

మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

# శ్రీచక్ర

https://www.sreechakranews.com

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 179 | కర్నూలు | ఆదివారం జూలై 27 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన షెడ్యూల్ ఖరారు



అమరావతి:(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈ మేరకు సీఎంవో కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ఇవాళ (శనివారం జులై 26) రాత్రి 11 గంటలకు హైదరాబాద్ నుంచి సింగపూర్ వెళ్లనున్నారు. 27వ తేదీ ఉదయం 6 గంటలకు సింగపూర్ ఎయిర్‌పోర్టుకు సీఎం చంద్రబాబు బృందం చేరుకోనున్నారు. సీఎం చంద్రబాబుతో సింగపూర్ పర్యటనలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పీ.నారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొననున్నారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌తో పెట్టుబడుల సాధన కోసం రేపటి నుంచి ఐదు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటించనున్నారు.ప్రముఖ సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. మొదటి రోజు సింగపూర్‌లో తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొంటారు. సింగపూర్‌తో పాటు మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్‌తో సహా పలు దేశాల నుంచి తెలుగు పారిశ్రామిక వేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడుదారులు, ఉద్యోగులు హాజరుకానున్నారు. ఒఖ ఔఖీ ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి దాదాపు 1500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. సింగపూర్‌లోని వన్‌వరల్డ్ ఇంటర్ నేషనల్ స్కూల్‌లో సదస్సుకు ఒఖ ఔఖీ, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిరుద్యోగ యువతకు ఇండియాలోనే కాకుండా వివిధ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై సీఎం చంద్రబాబు బృందం చర్చించనున్నారు. వివిధ దేశాల్లో ఉన్న తెలుగు వారిని ఏపీ అభివృద్ధిలో భాగస్వాములు చేయడం వంటి తదితర అంశాల గురించి ఈ సమావేశంలో మాట్లాడనున్నారు. జీరో పావర్టీ -ఖ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలుగు పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలను కోరనున్నారు. పలు దేశాలకు ఏపీ నుంచి ఎగుమతులు పెంచడానికి ఎన్నారైల ద్వారా అవసరమైన ప్రణాళికలు అమలు చేయడంపై చర్చించనున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచడంపై మాట్లాడనున్నారు. స్పోర్ట్స్, పోర్ట్స్ సహా వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను సీఎం చంద్రబాబు బృందం సందర్శించనున్నారు.

## ఏపీ మద్యం కుంభకోణం...

### రాజ్ కసిరెడ్డి సంస్థల్లో సిట్ సోదాలు

అమరావతి:(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ) దూకుడు పెంచారు సిట్ అధికారులు. హైదరాబాద్‌లో ఇవాళ(శనివారం జులై 24) పలు ప్రాంతాల్లో కీలక సోదాలు నిర్వహించారు. జగన్‌కు చెందిన భారతీ సిమెంట్స్‌లో సోదాలు ప్రారంభించారు సిట్ అధికారులు. సిట్ ఇప్పటికే అరెస్టు చేసిన బాలాజీ గోవిందప్ప భారతీ సిమెంట్స్‌లో డైరెక్టర్‌గా ఉండటంతో ఆ కంపెనీలో సోదాలు చేపట్టారు. రాజ్ కసిరెడ్డికి చెందిన రీసోర్స్ వన్ కంపెనీలో కూడా సిట్ సోదాలు చేశారు. ఇప్పటికే అరెస్టు అయిన చాణక్యకు చెందిన టీ గ్రిల్ రెస్టారెంట్‌లో కూడా సోదాలు ప్రారంభించారు సిట్ అధికారులు. కార్యాలయాల్లో సోదాలతో పాటు ఎవరెవరూ ఎక్కడెక్కడ సమావేశం అయ్యారు, ఎన్నిసార్లు భేటీ అయ్యారనే అంశాలపై సాంకేతిక ఆధారాలతో సిట్ అధికారులు సోదాలు నిర్వహించా రు.బంజాహిల్స్ భారతి సిమెంట్ కార్యాలయంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. భారతి సిమెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో డాక్యుమెంట్లని సిట్ అధికారులు




పరిశీలిస్తున్నారు. ఆరుమందితో కూడిన సిట్ బృందం సోదాలు నిర్వహిస్తున్నారు. ఏపీ లిక్కర్ స్కాం భారతి సిమెంట్ కేంద్రంగా నడిచిందని అనుమానాలు రావడంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.3500 కోట్ల స్కామ్ వ్యవహారంలో విచారణ కొనసాగుతోంది. హైదరాబాద్‌లో ఆరు డెన్లకు భారతి సిమెంట్ నుంచే ముడుపులు తరలించినట్లు గుర్తించారు. భారతీ సిమెంట్‌లో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టలరీల యజమానులతో సమావేశాలు నిర్వహించినట్లు అధికారుల విచారణలో తేలింది.

## కార్గిల్ విజయ్ దివస్.. అమర వీరులకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి



కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ.. అమర జవాన్లకు నివాళులు అర్పించారు. నాటి యుద్ధంలో పాక్‌పై విజయం కోసం జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రధాని, రాష్ట్రపతితో పాటు త్రివిధ దళాధిపతులు కూడా అమర జవాన్‌లకు నివాళులు అర్పించారు.మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్‌లకు తాను నివాళులు అర్పిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందించారు. దేశ సైనికుల ధైర్యసాహసాలు, సడలని పట్టుదలకు ఈ రోజు చిహ్నమని వ్యాఖ్యానించారు. వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ కూడా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత మాత బిడ్డల ధైర్యసాహసాలు, త్యాగాలను ఈ రోజు గుర్తుకు తెస్తోందని అన్నారు. భారత్ సగర్వంగా తలెత్తుకునేలా జవాన్‌లు తమ జీవితాలను అంకితం చేశారని వ్యాఖ్యానించారు.1999లో పాక్‌పై యుద్ధంలో విజయాన్ని, అమర జవానుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 26న భారత్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 1999 మేలో పాక్ సైనికులు ఉగ్రవాదుల వేషాల్లో భారత్‌లోకి చొరబడ్డారు. కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన భూభాగాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. పాక్ ఆట కట్టించేందుకు భారత్ ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించింది. కఠిన వాతావరణ పరిస్థితులకు ఎదురు నిలిచిన భారత జవాన్లు అద్భుత పోరాట పటిమతో పాక్ సైనికులను తరిమి కొట్టి భారత్ భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు.దాదాపు రెండు నెలల పాటు ఈ ఆపరేషన్ సాగింది. విజయం సాధించామని భారత్ జులై 26న అధికారికంగా ప్రకటించింది. ఇక ఈ ఆపరేషన్ సందర్భంగా 527 మంది సైనికులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు.

## గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

### హాజరైన లోకేశ్ పలువ్వురు టిడిపి నేతలు

పనాజి,జూలై26: గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు- పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు. ఆయన వెంట




కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, భార్య సునీలాగజపతి, ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు. పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారంలో పాల్గొనేందుఉ టిడిపి శ్రేణులు కూడా హాజరయ్యారు.

ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రివర్గ సభ్యులు, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు, నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం అశోక్ గజపతిరాజును గోవా అధికారులు పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ స్వయంగా పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్.. గజపతిరాజుకు బొకే ఇచ్చి.. శాలువా కప్పి సన్మానించారు.




## రాబోయే రెండు రోజులు ఏపీలో వర్షాలే.. వర్షాలు

విశాఖపట్నం:(శ్రీచక్ర) వాయుగుండం క్రమంగా బలహీనపడి ప్రస్తుతం జార్ఖండ్ పరిసర ప్రాంతంలో కొనసాగుతుంది. ఇది మరింతగా బలహీన పడుతోందని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉత్తర బంగాళఖాతంపైన ఉన్న ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా మారిందని వెల్లడించారు. మరోవైపు విదర్భ నుంచి చత్తీస్‌ఘడ్ మీదుగా ఉత్తర బంగాళఖాతం వరకు ద్రోణి కొనసాగుతోందని వివరించారు. వీటి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే రెండు రోజులు పలుచోట్ల భారీ వర్షాలు ( పడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఒకటి, రెండు ప్రాంతాల్లో భారీ నుంచి అతీ భారీ వర్షాలు పడే ఆవకాశం ఉందని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. శ్రీకాకుళం, అల్లూరి, మన్యం, ఏలూరు జిల్లాలో ఈరోజు(శనివారం) భారీ నుంచి అతీ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పారు. ఉత్తరకోస్తాలో విస్తారంగా వర్షాలు పడే అవకాశం ఉందని... ఒకటి రెండుచోట్ల అతీభారీ వర్షాలు కురుస్తాయని అన్నారు. దక్షిణ కోస్తాలో పలుచోట్ల వర్షాలు పడతాయని... ఒకటి, రెండుచోట్ల భారీ వర్షాలు పడతాయని తెలిపారు. ఉత్తరకోస్తా తీరం వెంట బలమైన ఈదురు గాలులు ఉంటాయని... ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని, మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

## జర్నలిస్టులకు పెన్షన్ పెంచిన సీఎం

పాట్నా:(శ్రీచక్ర) అర్హులైన జర్నలిస్టులకు బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ శుభవార్త చెప్పారు. 'బిహార్ పత్రకార్ సమ్మాన్ పెన్షన్ స్కీమ్' కింద అర్హులైన పాత్రికేయులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.6,000 నెలసరి పెన్షన్‌ను రూ.15,000కు పెంచుతున్నట్టు ప్రకటించారు. ఈ స్కీమ్ కింద పెన్షన్ అందుకుంటున్న పాత్రికేయుడు ఎవరైనా మరణిస్తే ఆయన భార్యకు ప్రస్తుతం ఇస్తున్న రూ.3,000 నెలవారీ పెన్షన్‌ను రూ.10,000కు పెంచినట్టు తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.ప్రజాస్వామానికి నాలుగో మూలస్తంభం పాత్రికేయులను, సామాజిక అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని నితీష్ ఈ సందర్భంగా అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరుగనున్న నేపథ్యంలో నితీష్ తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది .కాగా, సీనియర్ సిటిజన్లు,



దివ్యాంగులు, వితంతు మహిళలకు ఇస్తున్న నెలవారీ పెన్షన్లను రూ.400 నుంచి రూ.1,100కు పెంచినట్టు కూడా నితీష్ శనివారంనాడు ప్రకటించారు. 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని చెప్పారు. అయితే జూలై బిల్లు నుంచే వినియోగదారులు లబ్ధి పొందుతారని వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో కోటి ప్రభుత్వ ఉద్యాగాలు, ఇతర ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఎం ఇటీవల ప్రకటించారు

## ఏపీ చట్టసభలకు సంబంధించి వివిధ కమిటీలు ఏర్పాటు




అమరావతి: ఏపీ చట్టసభలకు సంబంధించి వివిధ కమిటీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక్కో కమిటీలో 10 నుంచి 12 మంది సభ్యులని నియమించింది. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన సదుపాయాలు, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. బీద రవిచంద్రయాదవ్ అధ్యక్షతన బీసీ సంక్షేమ కమిటీ, వర్ల కుమార్‌రాజా అధ్యక్షతన ఎస్సీ సంక్షేమ కమిటీ, మిర్యాల శిరీషదేవి అధ్యక్షతన ఎస్టీ సంక్షేమ కమిటీ, నజీర్ అహ్మద్ అధ్యక్షతన మైనార్టీ సంక్షేమ కమిటీ, గౌరు చరిత అధ్యక్షతన మహిళ, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కమిటీ, తోట త్రిమూర్తులు అధ్యక్షతన సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ, పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి అధ్యక్షతన గ్రంథాలయ కమిటీ ఏర్పాటు చేశారు.శాసనమండలి చైర్మన్ మోషేనురాజు అధ్యక్షతన సభా నియామాల కమిటీ, తెలుగు భాష-సంస్కృతి అభివృద్ధి కమిటీ, జకియా కానమ్ నేతృత్వంలో అర్జీల కమిటీ, రవీంద్రబాబు నేతృత్వంలో సభా సమక్షంలో ఉంచే పత్రాల కమిటీ, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అధ్యక్షతన నైతిక విలువల కమిటీ, బీటీ నాయుడు అధ్యక్షతన విశేషాధికారాల కమిటీ, ఇసాక్ బాషా అధ్యక్షతన ప్రభుత్వ హామీల కమిటీని ఏపీ ప్రభుత్వం నియమించింది.

# సంపాదకీయం

## తప్పుకున్నారా... తప్పించారా...

భారత ఉపరాష్ట్ర పదవి ఎవరిని వరిస్తుందని విషయం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఆరోగ్య కారణాలతో జగదీష్ ధన్కరాజీనామా చేయడం, ఆమోదించడంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యం అయ్యింది. అందుకు సంబంధించినోటిఫికేషన్ జారీ చేసింది.రెండు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందిభారత దేశంలో ప్రథమ పౌరుడు రాష్ట్రపతి.. అధికారాలు పరిమితంగా ఉన్నా.. హోదా ఉన్నతమైనది. తర్వాత ఉపరాష్ట్రపతికి కూడా అంతే విలువ ఉంటుంది. ఇంతటి ప్రాధాన్యం కలిగిన పదవికి జగదీప్ ధన్ఖడ్ రాజీనామా చేశారు. . ఈ నిర్ణయం ఆయన వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులపై ఆధారపడినప్పటికీ, దీని వెనుక రాజకీయ ఒత్తిడి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ధన్ఖడ్ రాజీనామా భారత రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ధన్ఖడ్ రాజీనామాపై రాజకీయ ఒత్తిడి ఆరోపణలు ఉన్నప్పటికీ, ఇవి ప్రస్తుతం ఊహాగానాల స్థాయిలోనే ఉన్నాయి. ఉపరాష్ట్రపతి పదవి రాజ్యాంగబద్ధమైనది, రాజకీయ పక్షపాతం నుంచి దూరంగా ఉండాల్సిన బాధ్యత కలిగినది. అయినప్పటికీ, రాజకీయ నాయకులు, విశ్లేషకులు ఈ రాజీనామా వెనుక రాజకీయ కోణాన్ని పరిశీలిస్తున్నారు. ధన్ఖడ్ రాజస్థాన్‌కు చెందిన ప్రముఖ నాయకుడు, రైతు నేపథ్యం నుండి వచ్చిన వ్యక్తి కావడం వల్ల, ఆయన రాజీనామా రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. భారత రాజ్యాంగం ప్రకారం, ఉపరాష్ట్రపతి తన రాజీనామాను రాష్ట్రపతికి సమర్పించవచ్చు. ఈ ప్రక్రియ సాధారణంగా అధికారికంగా జరుగుతుంది, కానీ రాజీనామా కారణాలు రాజకీయంగా సున్నితమైనవిగా ఉంటే, అవి విస్తృత చర్చకు దారితీస్తాయి. ధన్ఖడ్ రాజీనామా వెనుక అనారోగ్యం ప్రధాన కారణంగా చెప్పబడినప్పటికీ, రాజకీయ ఒత్తిడి ఆరోపణలు ఈ నిర్ణయం యొక్క పారదర్శకతపై ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవి నుంచి రాజీనామా చేసిన సందర్భాలు చాలా అరుదు. చరిత్రలో ఒకే ఒక్క ఉదాహరణ మాత్రమే గుర్తించదగినది:వీవీ.గిరి, రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేసేందుకు 1969లో ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. ఆయన ఆ తర్వాత రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఈ రాజీనామా రాజకీయ లక్ష్యాల కోసం జరిగినప్పటికీ, అనారోగ్య కారణాలతో రాజీనామా చేసిన సందర్భాలు గతంలో లేవు. జగదీప్ ధన్కర్ రాజీనామా ఒక అరుదైన సంఘటన, ఇది భారత రాజకీయ చరిత్రలో ముఖ్యమైన సంఘటనగా నిలిచిపోతుంది. గతంలో వి.వి. గిరి రాజీనామాతో పోలిస్తే, ఈ రాజీనామా భిన్నమైన సందర్భంలో జరిగినప్పటికీ, ఈ విషయంపై మరింత స్పష్టత కోసం అధికారిక ప్రకటనలు, విశ్వసనీయ ఆధారాలపై ఆధారపడటం అవసరం. ఎవరైనా మధ్యలో ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసి వెళ్లిపోతే ఆ స్థానంలో వేరే వాళ్లు వచ్చే అవకాశం ఉందా? ఇప్పుడు ఇదే ప్రశ్న అందరిలో తొలుస్తుంది. అయితే దీనికి సమాధానం ఏంటంటే.. ఉపరాష్ట్రపతి రాజీనామా చేసిన వెంటనే డిప్యూటీ చైర్మన్ ఆయన స్థానంలో పనిచేస్తారు. ఉపరాష్ట్రపతి ప్రధానమైన డ్యూటీ ఏంటంటే రాజ్యసభకు చైర్మన్‌గా ఉండటం. అలాగే ఇక్క డిప్యూటీ చైర్మన్‌లు కూడా ఉంటారు. కాబట్టి ఉపరాష్ట్రపతి స్థానంలో ప్రస్తుతానికి డిప్యూటీ చైర్మన్ బాధ్యతలు నిర్వహిస్తారు. ఇక ఆయనే రాజ్యసభ కార్యకలాపాలకు అధ్యక్షత వహిస్తారు. సమావేశాలు నిర్వహిస్తారు. అయితే డిప్యూటీ చైర్మన్ కూడా లేకపోతే రాజ్యసభ్యులు ఎవరైనా వైస్ చైర్మన్ల ప్యానెల్‌లో సీనియర్ సభ్యుడ్ని ఎన్నుకోవచ్చు. అతన్ని తాత్కాలిక చైర్మన్‌ని చేసి బాధ్యతలు అప్పటించవచ్చు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ప్రస్తుతం ఢిల్లీలో హైడ్రామా నడుస్తోంది. అయితే ఈ ఎన్నికల్లో తమ ప్రాబల్యం చాటుకునేందుకు, ఈ ఎన్నికలను అవకాశంగా చేసుకొని బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ను ఇరకాటంలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు మొదలయ్యాయి. ఉపరాష్ట్రపతి పదవికి అర్హులైన వారిని ఎంపిక చేయడం విషయంలో ఉభయ సభల్లో మెజార్టీ స్థానాలు ఉన్న ఎన్డీఏ ఒక అభ్యర్థిని పోటీలో నిలుపుతారు. ఈ విషయంలో మిగతా పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేయడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. తెలంగాణ ప్రాంతానికి చెందిన బీజేపీ సీనియర్ నేత బండారు దత్తాత్రేయ పేరును ఉపరాష్ట్రపతి పదవికి ప్రతిపాదించే విషయంలో కాంగ్రెస్ హైకమాండ్ ను ఒప్పించే విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతకృత్యులయ్యారు. అయితే కాంగ్రెస్ చేస్తున్న ప్రతిపాదనను బీజేపీ పరిగణలోకి తీసుకోవడం, తీసుకోకపోవడం ఆ పార్టీ స్ట్రాటజీపై ఆధారపడి ఉంటది. ఎలక్ట రోల్ కాలేజీలో మెజార్టీ స్థానాలు ఉన్న బీజేపీ ప్రతిపాదించే నాయకుడే ఉపరాష్ట్రపతి పీఠం అధిష్టించేందుకు అవకాశాలు ఉన్నాయి. ఎన్డీఏ కు స్పష్టమైన మెజార్టీ ఉండడంతో బీజేపీ ఈ విషయంలో ఎవరిని రంగంలోకి దింపుతారనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది. బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆ ప్రాంతానికి చెందిన ఉపరాష్ట్రపతి పదవికి అభ్యర్థిగా బీజేపీ ఎంపిక చేయవచ్చని కూడా భావిస్తున్నారు. మిత్ర పక్షానికి చెందిన జనతాదళ్ కు చెందిన వారిని ఎన్నుకోవచ్చని, మహిళలకు ప్రాతినిధ్యం కల్పించామని చెప్పుకునేందుకు నిర్మల సీతా రామన్, పురంధరేశ్వరి పేర్లు ప్రతిపాదనకు రావచ్చని భావిస్తున్నారు. బీజేపీ చివరికి ఎవరిని ప్రతిపాదిస్తారో వేచిచూడాల్సిందే..

# కాళ్లకూరు స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు



భీమవరం జూలై 26 శ్రీ చక్ర. కాళ్లకూరు స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు శ్రావణమాసం మొదటి శనివారం పర్వదినము పురస్కరించుకుని సాయంత్రం ఏడు గంటలకు అంగరంగ వైభవంగా అష్టోత్తర శతనామార్చన, సహస్రదీపాలంకరణ సేవ, ఉంజల్ సేవ ఘనంగా జరిగినవి. శ్రావణ శనివారం పర్వదినం కావడంతో శ్రీ స్వామివారి దేవాలయం తెల్లవారుజాము నుండి భక్తులతో కిటకిటలాడింది.



భీమవరం శాసనసభ్యులు శ్రీ పులపర్తి. రామాంజనేయులు స్వామివారిని దర్శించుకున్నారు వారికి కార్యనిర్వహణాధికారి ఎం. అరుణ్ కుమార్ శ్రీ స్వామి వారి శేష వస్త్రం ప్రసాదములు అందించినారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. అరుణ్ కుమార్. పర్యవేక్షించినారు.

# కాళీపట్నం భూ సమస్యలుపై అధ్యయనం చేసి త్వరలో పరిష్కరిస్తాం

## రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్




భీమవరం జూలై 26 శ్రీ చక్ర. శనివారం నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కాళీపట్నం జమిందారి భూముల శాశ్వత హక్కు పట్టాలు, 22ఎ భూ సమస్యలు, అన్ సెటిల్డ్ ఎస్టేట్ భూ సమస్యలకు సంబంధించి జరిగిన సమీక్ష సమావేశానికి రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళీపట్నం రెవిన్యూ గ్రామం పరిధిలో ఉన్న జమీందారీ భూములకు సంబంధించి హక్కుల సమస్యలు అధ్యయనం చేసి త్వరలో పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా భూమికి సంబంధించి హక్కు పత్రాలు ఉన్న కేసులు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఏ విధమైన పత్రాలు లేని హక్కుదారులకు కూడా పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామన్నారు. రాష్ట్రంలో ఇనామ్ ఎస్టేట్ యబాలిష్ యాక్ట్ కు సంబంధించి 130 సమస్యలు పరిశీలనలో ఉన్నాయని, వాటిని సామరస్యంగా పరిష్కారం చేయటం జరుగుతుందని అన్నారు. 22-ఎ నిషేదిత భూ జాబితాలో పొరపాటుగా భూములు నమోదు అయి ఉంటే వాటిని పరిశీలించి తొలగించడానికి జిల్లా కలెక్టర్ కు అధికారం ఇవ్వటం



జరిగిందన్నారు. నరసాపురం గ్రామీణ మండలంలో గతంలో ఇచ్చిన జిరాయితీ భూములు సింగోడియన్ ద్వారా ఇచ్చిన పట్టాదారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది అని మంత్రి అన్నారు. కాళీపట్నం ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ కూడా చేసేందుకు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో రైతులు లేవనెత్తిన పలు భూ సమస్యలను గౌరవ ముఖ్యమంత్రివర్యులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి రైతులకు భరోసా ఇచ్చారు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కాళీపట్నం జమీందారీ భూములకు సంబంధించి హక్కుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల సూచనలు, సలహాలను తీసుకోవడం జరిగిందని మంత్రికి వివరించారు. కాళీపట్నం రెవిన్యూ గ్రామ పరిధిలో జమీందారీ భూములకు సంబంధించిన హక్కుల సమస్యల గురించి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంత్రికి వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ మరియు నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, నరసాపురం ఆర్డీవో దాసి రాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పొత్తూరి రామరాజు, మొగల్తూరు తహసిల్దార్ రాజ్ కిషోర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనంతో పట్టుబడితే చర్యలు

## కర్నూల్ ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్

కర్నూలు, జూలై 26 (శ్రీచక్ర): మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే వాహనం ఇచ్చిన వారికి, తల్లిదండ్రులపై చర్యలుంటాయని కర్నూల్ ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ తెలిపారు. కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూల్ నగరంలో లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే మైనర్లపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాజ్ విహార్ సెంటర్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చారు. లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న మైనర్ల ను పట్టుకున్నట్టు తెలిపారు. 15 మంది మైనర్ వాహనాలను కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చి హెచ్చరించిన ట్టు తెలిపారు. మైనర్లు పట్టుబడితే తక్షణమే కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తల్లిదండ్రులను



పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తామని, మార్పు రాకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం లైసెన్స్ లే కుండా బండి నడపబోమని మైనర్లచేత ప్రతిజ్ఞ చే యించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనల వీడియో షోలు మరియు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు మైనర్లకు చూపించారు. మొదటిసారిగా కౌన్సిలింగ్ చేసి ,రెండవసారి పట్టు బడితే జరిమానాలు విధించనున్నామని ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్ తెలిపారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు

## 2.166 కిలోల గంజాయిని స్వాధీనం – భీమవరం వన్ టౌన్ సీఐ ఎం. నాగరాజు



భీమవరం జూలై 26( శ్రీ చక్ర)×గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 2.166 కిలోల గంజాయిని స్వాధీనం చేస్తున్నట్లు వన్ టౌన్ సి ఐ నాగరాజు శనివారం తెలిపారు. నిందితుల వివరములు: 1. తామర కొండ రిషిల్, తండ్రి మరియా దాసు, వయస్సు 23, ఎస్ సి మాల, జ్యోతి కాలనీ, గాంధీనగర్, గునుపూడి భీమవరం. 2. కొండేటి మణికంఠ శివకుమార్, తండ్రి రామకృష్ణ, వయస్సు 29,కులం టీ కాపు, వాసనతల వారి వీధి, శ్రీ ఆదిలక్ష్మి ఆలయం దగ్గర, గునుపూడి భీమవరం. ×కేసు వివరాలు:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా, రాష్ట్ర డీజీపీ ఉత్తర్వుల మేరకు, పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆదేశానుసారం, భీమవరం డీఎస్పీ ఆర్.జయ సూర్య పర్యవేక్షణలో, భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. నాగరాజు ఆధ్వర్యంలో గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో భాగంగా, భీమవరం పట్టణ పరిధిలో లూథరన్ హై స్కూల్ గ్రౌండ్ చర్చ్ వెనుక పాడుబడిన పెంకుటిల్లు వద్ద గంజాయి కలిగి ఉండి భీమవరం పట్టణ పరిధిలో గల కాలేజీలు మరియు స్కూల్ ల వద్ద అమ్మడానికి పై తెలిపిన ప్రదేశం లో గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేస్తుండగా భీమవరం వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ బి వై కిరణ్ కుమార్ వారి సిబ్బంది సహాయంతో గంజాయి కలిగి ఉన్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని, భీమవరం ఎక్సైజ్ సి ఐ మధ్యవర్తుల సమక్షంలో విచారించి, వారి వద్ద నుంచి 2.166 ఏబి గంజాయిని స్వాధీనం చేసుకుని భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్, , 172/2025 U/s 8(C) r/w 20(B), (ii), (b) NDPS actగా కేసు నమోదు చేసి, పై తెలిపిన ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి, కోర్టుకు పంపడం జరిగింది అన్నారు. గంజాయి సేవించడం, అమ్మడం మరియు కలిగి ఉండటం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు స్పష్టం చేశారు.

## శ్రీవారికి సహస్ర దీపాలంకరణ, ఉంజల సేవ



భీమవరంజూలై 26 శ్రీచక్ర భీమవరం జెపి రోడ్డులోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మాసం మొదటి శనివారం సందర్భంగా శ్రీవారికి సహస్ర దీపాలంకరణ, ఉంజల సేవ నిర్వహించారు. ఆలయ ఈవో ముదునూరి సత్యనా రాయణ రాజు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. సాయంత్రం 8 గంటలకు ఆలయ ప్రాంగణంలో స్వామివారికి సహస్ర దీపాలంకరణ చేసి ఉంజల సేవ చేశామని ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# రాష్ట్ర అధ్యక్షుల పర్యటన విజయవంతం చేయండి

## పార్టీ పరిరక్షణలో ప్రతి నాయకుడి పాత్ర కీలకం – రాష్ట్రాధ్యక్షుల పర్యటనకు సిద్ధం అవ్వాలి

ధర్మవరం, జూలై 26 ఈ నెల 31వ తేదీ న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి. వి. యన్. మాధవ్, సత్యసాయి జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా ఆ పర్యటనను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా బీజేపీ అధ్యక్షులు జి.యం. శేఖర్ గారు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయంలో ఈరోజు సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల అధ్యక్షులు, ప్రముఖ బీజేపీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు జి.యం. శేఖర్ మాట్లాడుతూ మా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్ తొలిసారిగా జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, ఆయనకు ఘన స్వాగతం పలికేలా బీజేపీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో ముందంజ వేయాలి. రాష్ట్ర స్థాయిలో పార్టీ మార్గదర్శకత్వాన్ని అందిస్తున్న మన అధ్యక్షుల పర్యటన ద్వారా జిల్లా రాజకీయాలకు నూతన ఊపిరి అందనుంది. ఈ పర్యటన బీజేపీ కార్యకర్తల ఐక్యత, శ్రద్ధను చాటిచెప్పేలా ఉండాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ కుమార్,జన సమీకరణ ఇంచార్జ్ సుదర్శన్,ఉత్తమ్ రెడ్డి,జిల్లా ప్రధాన సాకే. ఓబిలేసు. పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు జింకా. రామాంజినేయులు,




రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్, తాడిమర్రి మండల అధ్యక్షుడు రాము, ముదిగుబ్బ మండల అధ్యక్షుడు అంజన్ రెడ్డి,ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, మైనార్టీ నాయకులు నబి రసూల్, జమీర్, బిజెపి నాయకులు గిర్రాజు నగేష్, పోతుకుంట రాజు, భక్తవత్సల నాయుడు, నాగభూషణ, మల్లికార్జున, గొట్లూరు అనిల్, చంద్రమౌళి, బండ్లపల్లి రాజు, నారప్ప, ఓం ప్రకాష్, చెన్నా ఆదినారాయణ పోరాళ్ల మహాలక్ష్మి, శారదమ్మ, విజయమ్మ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## జూలై-28 వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




కర్నూలు ,జూలై 26 (శ్రీచక్ర): జూలై 28 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## మాజీ సైనికులకు సన్మానం




కర్నూలు, జూలై 26 (శ్రీచక్ర): భారత సైనిక చరిత్రలో అత్యంత ముఖ్యమైన విజయాలలో ఒక్కటిగ గుర్తించి జులై 26 నా కార్గిల్ విజయ్ దివస్ ను ప్రతి సంవత్సరము జరుపుకుంటున్నాము. 2025 లో 1999 కార్గిల్ యుద్ధములో విజయం సాధించి 26 వ వార్షికోత్సవాన్ని భారత ధేశమంతట జరుపుకుంటున్నాము. జమ్ము కశ్మీర్ లోని కార్గిల్ సెక్టార్ నందు నియంత్రణ రేఖా వెంబడి శత్రు సైనము భారత భూభాగములోకి చొరబడినప్పుడు మే1999 లో కార్గిల్ యుద్ధం ప్రారంభమైనది. ఈ యుద్ధమును ఆపరేషన్ విజయ్ గా ప్రకటించారు. ఈ ఆపరేషన్ లో భారత దేశము నుండి రెండులక్షల కంటే యెక్కువ మంది సైనికులు పాల్గొని చివరికి టైగర్ హిల్ మరియు టోలోలింగ్ వంటి కీలక శిఖరాలను తిరిగి 26 జూలై 1999న సాధించిన్నాము. ఈ ఆపరేషన్ లో వీర మరణం పొందిన వీర సైనికులను స్మరించుకుంటూ, ఆపరేషన్ విజయ్ లో పాల్గొన్న మాజీ సైనికులను శాలువలు మరియు మేమేంటోలతో జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎస్.ఆర్.రత్న రూత్ సత్కరించారు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి -ఎస్సై శివాంజుల్



మంత్రాలయం , జులై 26, (శ్రీచక్ర) :సైబర్ నేరాల పట్ల ప్రతి విద్యార్థి అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శివాంజల్ సూచించారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు మేరకు శనివారం మండల కేంద్రమైన మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు సైబర్ నేరాలు , వాటి వల్ల కలిగే నష్టాలు ,తీసుకోవల్సిన జాగ్రత్తలపై వివరించారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్ కు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హంపయ్య , ఉపాధ్యాయులు విఠోబరావు , పోలీసు సిబ్బంది ఉన్నారు.

## స్వర్ణ పల్లకి పై మృత్తిక బృందావనం

మంత్రాలయం, జూలై 26,(శ్రీచక్ర ) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర మఠంలో శనివారం స్వర్ణ పల్లకి పై మృతిక బృందావనన్ని ఘనంగా ఊరేగించారు. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్నికి విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మృత్తిక బృందావనాన్ని స్వర్ణ పల్లకిలో ఉంచి మఠం ప్రాకారంలో ఊరేగించారు. సాయంత్రం రథోత్సవాల్లో భాగంగా, శ్రీ ప్రహ్లాద రాయలను కొయ్య,వెండి, బంగారు, నవరత్న రథోత్సవాలపై ఉంచి, మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు. ఉత్సవ రాయలకు ఉయ్యాల సేవ చేసి హారతి ఇచ్చారు. స్వామి దర్శనార్థం వివిధ రాష్ట్రాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## మ్యుటేషన్ విధానాన్ని జాగ్రత్తగా నిర్వహించాలి

**నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్**





కర్నూలు,జూలై 26 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఆటో మ్యుటేషన్ (యజమాని పేరు ఆన్లైన్లోనే మారడం)విధానాన్నిసచివాలయాలఅడ్మిన్లు జాగ్రత్తగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మ్యుటేషన్ విధానంపై అడ్మిన్లతో సమావేశం నిర్వహించారు. జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ సేవల్లో పారదర్శకత పెంచేందుకు వీలుగా ఆగస్టు 1 నుండి ఆటో మ్యుటేషన్ ప్రక్రియను సరికొత్త విధానంలో అమలుల్లోకి తీసుకొస్తుందన్నారు. ఇందులో 4 రకాలుగా మ్యుటేషన్ ప్రక్రియ ఉంటుందన్నారు. ఇళ్ళులు, ప్లాట్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయించుకున్న వెంటనే ఆన్లైన్ విధానంలో ఆటో మ్యుటేషన్ (ఆన్‌లైన్‌లో పేరుతో ఆస్తి బదలాయింపు) జరుగుతోందని, అదేవిధంగా ఆస్తి పన్ను విధింపునకు అడ్మిన్‌ల లాగిన్‌లకు దరఖాస్తులు వస్తాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఆర్‌ఓ జునైద్, ఆర్‌ఐలు, తదితరులు పాల్గొన్నారు

## శిథిలావస్థలో ఉన్న భవనంలో పాఠశాలను కొనసాగిస్తుండడంపై గిరిజన సంక్షేమ వసతి గృహ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

**ఆళ్లగడ్డలోని గిరిజన సంక్షేమ వసతి గృహం ఆకస్మిక తనిఖీ శిథిలావస్థలో ఉన్న భవనాల్లో విద్యార్థులను ఉంచొద్దండి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి**



నంద్యాల, (శ్రీచక్ర) , జూలై, 26 : ×ఆళ్లగడ్డలో శిథిలావస్థలో ఉన్న భవనంలో గిరిజన సంక్షేమ విద్యార్థులకు పాఠశాలను కొనసాగిస్తుండడంపై గిరిజన సంక్షేమ వసతి గృహ నిర్వాహకులు, ఇంజనీరింగ్ అధికారులపై జిల్లా కలెక్టర్రాజకుమారి గణియా ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం వేరొక గృహంలో వసతి మరియుపాఠశాలను ఏర్పాటుచేయాలనిఆదేశాలు జారీ చేశారు.× శనివారం ఆళ్లగడ్డలోని గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా భవనాన్ని పరిశీలించారు. భవనంచాలా చోట్లశిథిలావస్థకువచ్చిందనివెంటనే వసతి గృహంలో ఉన్న 192 మందివిద్యార్థులను ఇళ్లకు పంపించి వేరొక వసతి గృహంలో ఏర్పాటు చర్యలు తీసుకోవాలని వసతి గృహ అధికారులను ఆదేశించారు. భవనం శిథిలావస్థలో ఉందని గత ఐదు రోజుల క్రితం పత్రికల్లో వార్తలు వచ్చినా కూడా చర్యలు తీసుకోకపోవడం పై గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులపై కలెక్టర్ తీవ్రంగా మండిపడ్డారు. జిల్లాలో అధికవర్షాలవల్ల శిథిలావస్థలో ఉన్న భవనానికి ఏసమయంలోనైనా ఏదైనా ప్రమాదం జరిగితే అందులో ఉన్న విద్యార్థుల పరిస్థితి ఏంటి అని సంక్షేమ వసతి గృహ అధికారులను ప్రశ్నించారు.ఆళ్లగడ్డ లోని కందుకూరు రోడ్డు నందు ఉన్న నూతన భవనంలోకి మార్చనున్నట్లు అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్కు వివరించారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న గృహంలోకి విద్యార్థులను జాగ్రత్తగా తరలించాలన్నారు. నూతన భవనంలోకి మార్చిన వెంటనే విద్యార్థుల చదువుకున్న దృష్టిలో ఉంచుకొని వెంటనే పాఠశాలను ప్రారంభించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మార్చిన భవనంలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు ఉండేటట్టు చూడాలని ప్రిన్సిపల్ కు సూచించారు.అదేవిధంగా కందుకూరు రోడ్డు నందు నూత నంగా ఏర్పాటు చేస్తున్న గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. నాణ్యతతో పనులు చేపట్టి పాఠశాలను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను, పాఠశాల సిబ్బం దిని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో వివిధ భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలలో ఏవైనా శిథిలా వస్థలో ఉంటే సదరు భవనాలలో ఎటువంటి పరిస్థితుల లో విద్యా ర్థులను ఉంచకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం పడకండ్లలో శిథిలావస్థ లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలనుకూడా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ఆవరణం, వంట గది పరిశుభ్రంగా లేవని, పాఠశాల గదులన్నిటికీ చీలికలు, ప్యాచ్ వర్క్ ఉండడాన్ని గుర్తించి వెంటనే పాఠశాలను పరిశీలించి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో అధిక శాతం వర్షపాతం నమోదవుతున్న కారణంగా వసతి గృహాలు నిర్వహిస్తున్న భవనాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సంక్షేమ వసతి గృహ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీ గుర్రప్ప, ఇంజనీరింగ్ విభాగపు అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టు పరిశ్రమ శాఖ- సమాచార హక్కు చట్టం

### 2005 పైన అవగాహన సదస్సు.

ఆత్మకూరు (శ్రీచక్ర), నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజక వర్గం ఆత్మకూరు పట్టణం లోని సహాయ సంచాలకులు పట్టు పరిశ్రమ శాఖ వారి కార్యాలయం నందు డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్, ఏ. పి గుంటూరు గారి ఆదేశాల మేరకు సమాచారం హక్కు చట్టం – 2005 పైన లాయర్ శ్రీ .అడిగ శ్రీధర్ గారు అవగాహన సదస్సు నందు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి డి.నాగ జ్యోతి ఆర్ .డి. ఓ,ఆత్మకూరు డివిజన్ గారు మరియు శ్రీ. కె . నగేష్ జిల్లా పట్టు పరిశ్రమ అధికారి,నంద్యాల ఉ సహాయ సంచాలకులు, ఆత్మకూరు వారు హాజరు అయ్యారు..ఈ కార్యక్రమంలో లాయర్ శ్రీధర్ గారు విపులంగా సమాచార హక్కు చట్టం




లోని అన్ని అంశాలను,ప్రభుత్వ ఉద్యోగులకు దాని ప్రాధాన్యత ,అందులోని సెక్షన్స్ మరియు ప్రభుత్వ ఉద్యోగిని సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారం ఎలా ఇవ్వాలి,ఏమేమి ఇవ్వాలి, సి సి ఏ రూల్స్ మరియు ఇంకా ఎన్నో నూతన చట్టాలు గురించిన అంశాలను ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించడం జరిగినది.అలానే జిల్లా పట్టు పరిశ్రమ అధికారి గారు మాట్లాడుతూ సంచాలకుల వారి ఆదేశాల మేరకు పట్టు పరిశ్రమ శాఖలో తప్పని సరిగా సమాచార హక్కు చట్టం అమలు చేస్తూ సకాలం లో సమాచారం అందించాలని అన్నారు. ఈ అవగాహన సదస్సులో పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, ఆర్ డి ఓ ఆఫీసు అధికారులు,పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది సుమారుగా 70 మంది పాల్గొన్నారు..

## 65 సంవత్సరములు దాటిన కార్డుదారులకు ఇంటి వద్దనే రేషన్ డెలివరీ: జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య



కర్నూలు, జూలై 26 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య శనివారం వీకర్ సెక్షన్ కాలనీ నందలి 65 సంవత్సరములు దాటిన కార్డుదారులకు ఇంటి వద్దనే రేషన్ డెలివరీ చేయించారు. కర్నూలు జిల్లాలో 46283 మంది కార్డుదారులు 65 సంవత్సరములు పైబడిన వారు ఉన్నారు. ఈరోజుకి దాదాపుగా 10000 (21%) మంది 65 ఏండ్లు పైబడిన కార్డుదారులకు జిల్లా వ్యాప్తంగా ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందజేయడమైనది.జాయింట్ కలెక్టర్ గారు 65 ఏళ్లు దాటిన కార్డుదారులు విచారణ చేసిన సమయంలో వాళ్లు ఇంటి వద్దనే సరుకులు పంపిణీ చేయడంతో సంతృప్తి వ్యక్తం చేసినారు..రేషన్ షాపుల వద్దకు వెళ్లి క్యూలో నిలబడి గంటల పాటు వేచి చూసి సరుకులు తీసుకోవలసిన ఇబ్బందులు తొలగిపోయినట్లుగా తెలిపినారు.

## ఆటంకం లేకుండా తాగునీటి సరఫరా

**నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్**



కర్నూలు, జూలై 26 (శ్రీచక్ర): నగరంలోని సంతోష్ నగర్ వద్ద పైప్‌లైన్ లీకేజీ కారణంగా తాగునీటి సరఫరాకు ఏర్పడిన ఆటంకాలను త్వరితగతిన అధిగమించి, సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేందుకు అధికారులు అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా ఇంజనీరింగ్ విభాగ అధికారులు, అమెనిటీస్ కార్యదర్శులతో తాగునీటి సరఫరాపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. శుక్రవారం నుండి తాగునీటి సరఫరా ప్రారంభమవ్వగా, మూడు రోజులపాటు నీళ్ళు లేకపోవడం వల్ల దూర ప్రాంతాలకు నీళ్ళు వెళ్ళేందుకు సమయం పడుతుందన్నారు. ఫిర్యాదు చేసిన సుమారు 60 ప్రాంతాల ప్రజలకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల నీళ్ళను అందిస్తున్నామని, ఆదివారం రాత్రిలోపు నగర వ్యాప్తంగా తాగునీటి సరఫరా చక్కబడుతుందన్నారు. పరిస్థితి అదుపులో వచ్చేంతవరకు అధికారుల పర్యవేక్షణ నిరంతరాయంగా ఉండాలని కమిషనర్ ఆదేశించారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



(శ్రీచక్ర) నంద్యాల, జూలై 26–నంద్యాల జిల్లా పట్టు పరిశ్రమ శాఖ వారి కార్యాలయం నందు డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్, ఏ. పి గుంటూరు గారి ఆదేశాల మేరకు సమాచారం హక్కు చట్టం – 2005 పైన లాయర్ .అడిగ శ్రీధర్అవగాహన సదస్సు నందు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమానికి కె . నగేష్ జిల్లా పట్టు పరిశ్రమ అధికారి, సహాయ సంచాలకులు,ఆత్మకూరు వారు హాజరు అయ్యారు..ఈ కార్యక్రమంలో లాయర్ శ్రీధర్ విపులంగా సమాచార హక్కు చట్టం లోని అన్ని అంశాలను,ప్రభుత్వ ఉద్యోగులకు దాని ప్రాధాన్యత ,అందులోని సెక్షన్స్ మరియు ప్రభుత్వ ఉద్యోగిని సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారం ఎలా ఇవ్వాలి,ఏమేమి ఇవ్వాలి, సి సి ఏ రూల్స్ మరియు ఇంకా ఎన్నో నూతన చట్టాలు గురించిన అంశాలను ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించడం జరిగినది.అలానే జిల్లా పట్టు పరిశ్రమ అధికారి మాట్లాడుతూ సంచాలకుల వారి ఆదేశాల మేరకు పట్టు పరిశ్రమ శాఖలో తప్పని సరిగా సమాచార హక్కు చట్టం అమలు చేస్తూ సకాలం లో సమాచారం అందించాలని అన్నారు. ఈ అవగాహన సదస్సులో పట్టు పరిశ్రమ శాఖ అధికారులు,నంద్యాల పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది సుమారుగా 50 మంది పాల్గొన్నారు

# సుపరిపాలన తొలి అడుగు అన్నవరం గ్రామంలో ప్రారంభించిన వ్యవసాయశాఖ మంత్రి " కింజరాపు.అచ్చెన్నాయుడు "



అన్నవరం , జూలై 26 ( శ్రీచక్ర ) : కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు నియోజకవర్గం అన్నవరం గ్రామం,వెలంపేట లో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్రమంత్రి కింజరాపు.అచ్చెన్నాయుడు పాల్గొన్నారు..ఆయనతో పాటు ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల. సత్య ప్రభ , టీడీపీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ , కార్యకర్తలు హాజరయ్యారు..ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయ్యింది.. ఈ సందర్భంగా ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలో సాధించిన విజయాలు, ప్రజలకు చేసిన సేవలు, రాష్ట్రానికి జరిగిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది..అందుకే " సుపరిపాలనలో తొలి అడుగు " పేరుతో ప్రజల్లోకి వెళ్లాలని భావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది తెలుగుదేశం పార్టీ. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పి ఫోర్ సర్వే పై అవగాహన



కోట జూలై 26 (శ్రీ చక్ర): కోట మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో దిలీప్అ కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శిలు, వీఆర్వోలు, సర్వేయర్లతో,మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో పి ఫోర్ అనగా పీపుల్ ,పబ్లిక్ ,ప్రైవేట్ ,పార్ట్నర్షిప్ బంగారు కుటుంబాల దత్తతపై సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన మండలంలో గుర్తించిన 2551 బంగారు కుటుంబాలను కచ్చితంగా ప్రతి గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులకు ,పారిశ్రామికవేత్తలకు, ఔత్సాహికులకు ,ఖ ఫోర్ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని తెలియపరచి గుర్తించిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే విధంగా వారికి ఆర్థిక పరంగానే కాకుండా సలహాలు,సూచనల పరంగా కూడా వారికి చేయూతని ఇవ్వవచ్చని వారిని దత్తత తీసుకొని వారి కుటుంబాన్ని ఆర్థికంగా సామాజికపరంగా ఉన్నత స్థానంలో తీసుకువెళ్లడానికి చేయూతనిచ్చే కార్యక్రమం అని తెలియజేసి ఆగస్టు 4 అంతా గుర్తించబడిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంపై విరివిగా గ్రామాలలో అందరికీ తెలియజేయాలని సమావేశం నందు చర్చించడం జరిగినది.

# సమస్యల పరిష్కారం కోసం చురుకైన నిర్ణయాలు తీసుకోడానికే సర్వ సభ్య సమావేశం: ఎంపీపీ పద్మప్రియ



వరదయ్యపాలెం, జూలై 26(శ్రీచక్ర):మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ,కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పద్మప్రియ హాజరయ్యారు. అయితే, పలువురు మండల సభ్యులు గైర్హాజరయ్యారు. సమావేశంలో మండలంలో అమలవుతున్న పథకాల పురోగతిపై చర్చ జరగింది. అధికారులు ఆయా పథకాలపై ప్రజలకు వివరించే చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ సూచించారు. రెవిన్యూ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని తహసీల్దార్ సుధీర్ రెడ్డి తెలిపారు. ఎంపీపీ పద్మప్రియ మాట్లాడుతూ,ప్రజల సమస్యలను చురుకైన నిర్ణయాలతో పరిష్కరించేందుకు ఈ సమావేశాలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు,పలువురు సర్పంచ్ లు పాల్గొన్నారు.

# " శ్రీ కనకదుర్గ మ్యాన్ పవర్ సర్వీసెస్ ఏజెన్సీ " మేనేజింగ్ డైరెక్టర్ చౌదరిపై కేసు నమోదు చేసిన అన్నవరం పోలీసులు.అన్నవరం దేవస్థానంలో అధికారులపై సస్పెన్షన్ వేటు





అన్నవరం , జూలై 26 (శ్రీచక్ర) :అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఇద్దరు అధికారులను సస్పెండ్ చేస్తూ ఆలయ ఈవో సుబ్బారావు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా మరో ముగ్గురికి ఛార్జిమెమో , ఇద్దరికీ మెమో ( షోకాజు ) నోటీసులు జారీ చేశారు. పారిశుద్ధ్య సిబ్బందికి చెందిన పీఎఫ్ చెల్లింపుల వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాను ఈవో ఈ మేరకు చర్యలు చేపట్టారు. గుంటూరుకు చెందిన కనకదుర్గ మ్యాన్ పవర్ సర్వీసెస్‌కు చెందిన పారిశుద్ధ్య సిబ్బంది ఆలయంలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే కనకదుర్గ మ్యాన్ పవర్ సర్వీసెస్ ఏజెన్సీ.. కార్మికుల ఈపీఎఫ్ ఖాతాల్లో నగదు జమ చేయకుండానే 39 లక్షలు రూపాయలు వారి ఖాతాల్లో జమ చేసినట్లుగా నకిలీ చలాన్లను సృష్టించి ఆలయ అధికారులకు చూపించింది. అయితే ఆ రికార్డులు నిశితంగా పరిశీలించకుండానే ఆలయ అధికారులు ఏజెన్సీకి కోటిరూపాయలు పైగా బిల్లులు చెల్లించేశారు. ఈ విషయంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాను ఆలయ పారిశుద్ధ్య పర్యవేక్షకుడు వెంకటేశ్వర రావు, జూనియర్ అసిస్టెంట్ మురాలశెట్టి. రామకృష్ణలపై ఈవో సస్పెన్షన్ వేటు వేశారు. అప్పటి పర్యవేక్షణ అధికారి బలుపు.సత్య శ్రీనివాస్‌కు ఛార్జిమెమో ఇచ్చారు. టోల్ గేట్ రుసుం వసూలు చేసే గుత్తేదారు నుంచి 41 లక్షలు రూపాయలు జీఎస్టీ వసూలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన నలుగురు సీ-సెక్షన్ అధికారులకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్టు దేవస్థానం అధికారులు తెలిపారు. నకిలీ చలాన్ల విషయంలో దేవస్థానం చేసిన పిర్యాదు మేరకు ఇప్పటికే " శ్రీ కనకదుర్గ మ్యాన్ పవర్ సర్వీసెస్ ఏజెన్సీ " మేనేజింగ్ డైరెక్టర్ చౌదరి పై అన్నవరం పోలీస్ స్టేషన్లో 318(4), 336(3), 340(2) బి ఎన్ స్ సెక్షన్స్ కింద కేసు నమోదు చేశారు.

# టాస్క్ ఫోర్స్ సిబ్బందికి అమర హాస్పిటల్ లో మెగా మెడికల్ చెకప్




రేణిగుంట,జూలై 26 (శ్రీచక్ర):తిరుపతి ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్టీఎఫ్) సిబ్బందికి అమర హాస్పిటల్ లో శనివారం మెగా మెడికల్ చెకప్ ప్రారంభమయ్యింది. ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్త ఉత్తర్వులు మేరకు, టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ లోని పోలీసులు, అటవీ శాఖ ఉద్యోగులతో పాటు అవుట్ సోర్సింగ్ సిబ్బందికి పూర్తి స్థాయి మెడికల్ చెకప్ లు చేపట్టారు. శనివారం ప్రారంభమైన ఈ కార్యక్రమానికి టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్, హాస్పిటల్ ఎండీ డాక్టర్ గౌరినేని రమాదేవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ పీ శ్రీనివాస్ మాట్లాడుతూ టాస్క్ ఫోర్స్ సిబ్బందికి వార్షిక మెడికల్ చెకప్ చేయడానికి ఈ ఏడాది అమర హాస్పిటల్ ముందుకు రావడం హర్షణీయమని అన్నారు. టాస్క్ ఫోర్స్ సిబ్బంది యావన్మందికి రెండు రోజులు పాటు మెడికల్ చెకప్ చేస్తున్నారని తెలిపారు. అమర ఎండీ రమాదేవి మాట్లాడుతూ టాస్క్ ఫోర్స్ సిబ్బంది పట్ల తనకు ప్రత్యేక గౌరవం ఉందని అన్నారు. పుష్ప సినిమాలో ఉన్నది సినిమా హీరో అయితే, రియల్ హీరోలు టాస్క్ ఫోర్స్ సిబ్బందేనని కొనియాడారు. మున్ముందు అవసరమైన ఇతర చికిత్సలు కూడా అందజేస్తామని చెప్పారు. అమర చైర్మన్ డాక్టర్ గౌరినేని ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండటమే జీవితంలో నిజమైన విజయం సాధించడమని తెలిపారు. మెడికల్ చెకప్ లో భాగంగా రక్త పరీక్షలు, బీపీ, ఈసీజీ లాంటి టెస్ట్ లు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు జి. బాలిరెడ్డి. వీ. శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె. శ్రీనివాస్, ఆర్ఐలు కృపానంద, సాయి గిరిధర్, సీఐ సురేష్ కుమార్, ఎస్ఐ రఫీ, ఇంకా ఆర్ఎస్ఐలు, ఇతర సిబ్బందితో పాటు హాస్పిటల్ జీఎం ఆనంద్, సీఈఓ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు ఘనంగా స్వాగతం పలికిన దువ్వూరు జనార్ధన్ రెడ్డి..,



కోటజూలై 26 (శ్రీ చక్ర): వాకాడు మండలం కల్లూరు పంచాయతీలో తన ప్రజా బలాన్ని నిరూపించుకున్న టిడిపి యువ నాయకుడు దువ్వూరు జనార్ధన్ రెడ్డి పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల నుండి ఆయన పిలుపుతో ఎమ్మెల్యే కార్యక్రమానికి హాజరై మేమంతా నీ వెంటే అంటూ జనార్ధన్ రెడ్డి నాయకత్వాన్నిబలపరిచిన ఆ పంచాయతీ ప్రజలు తొలి అడుగు సు పరిపాలన కార్యక్రమమైన మేము జనార్ధన్ రెడ్డి వెంట ఉన్నాము ప్రత్యక్షంగా ఎమ్మెల్యేకు తమ మద్దతు తెలిపిన పంచాయతీ ప్రజలు. ఎమ్మెల్యేకి గణ అఖండ స్వాగతం,భారీ గజమాలతో సత్కారం. యువకులు ఆ నాయకుడికి మద్దతుగా భారీస్కూటర్ర్యాలీ,తమ అభిమాన నాయకుడు డి జే ఆర్ వెంట మేమంతా ఉన్నామంటూవారిఉత్సాహాన్ని కనపరిచారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే. గ్రామంలోకి అడుగుపెట్టగానే పుర ప్రజలు ఎమ్మెల్యే పై పూల వర్షం కురిపించారు. డీజే ఆర్ నాయకత్వంలో తమంత ఉన్నామని ఎమ్మెల్యే కి తమ చర్యల ద్వారా పంచాయతీ ప్రజలు ప్రత్యక్షంగా తెలియపరిచారు. కార్యక్రమానికి ఘనంగా నిర్వహించి అశేష జన సమూహ నడుమ అన్ని తానై జనార్దన్ రెడ్డి విజయవంతం చేశారు, చేయించారు. తన అనుచరులు , మండల పరిధిలోని టిడిపి నాయకులంతా హాజరై జనార్థన్ రెడ్డి నాయకత్వానికి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమాన్ని హాజరైన పార్టీ నాయకులు ను ప్రభుత్వం ఉద్యోగులను ఆత్మీయంగా పలకరిస్తూ మధ్యాహ్నం ఆత్మీయ విందు అందించి అందరి ప్రశంసలు అందుకున్న దువ్వూరు జనార్దన్ రెడ్డి కార్యక్రమం నిర్వహణలో నూతన వరవడితో అందరి ప్రశంసలు అందుకున్న డి జే ఆర్.

# శిశుగృహ సంస్థను,బాలబాలికల వసతి గృహాన్ని సందర్శించిన న్యాయమూర్తి





భీమవరం జూలై 26 ( శ్రీ చక్ర)భీమవరం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి.సురేష్ బాబు శనివారం పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామంలో వున్న శిశు గృహ సంస్థను సందర్శించి సంస్థ పర్యవేక్షణలో వున్న చిన్నారి వివరాలను సేకరించారు. పాప పోషణకు తీసుకుంటున్న చర్యలు, సంస్థలో వున్న సంరక్షకుల వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రిజిష్టర్లు తనిఖీ చేసారు. అనంతరం వీరవాసరంలో వున్న డివైన్ మెర్సీ బాలబాలికల వసతి గృహాన్ని సందర్శించారు. పిల్లలకు అందజేస్తున్న భోజన వసతుల గురించి పిల్లలను వాకబు చేసారు. దూర ప్రాంత పిల్లలు కూడా హాస్టల్లో ఉండి చదువుతున్నారని హాస్టల్ ఫాదర్ ప్రవీణ్ న్యాయమూర్తికి తెలియజేసారు. బాలబాలికలకు విడివిడిగా వున్న హాస్టల్ రూమ్ లను, వంటగది, డైనింగ్ రూమ్, పడక గదులను న్యాయమూర్తి పరిశీలించారు. హాజరు పట్టిక, ఇతర రిజిష్టర్లను తనిఖీ చేసారు. ఈ కార్యక్రమాల్లో న్యాయమూర్తితో పాటు ప్యానల్ న్యాయవాదులు కె.జ్యోతి, పి.అంబేద్కర్, ఎన్.సుధీర్, మీడియేషన్ న్యాయవాది కె.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ డి సి సి మాజీ వైస్ ఛైర్మన్ నల్లపరెడ్డి. జగన్మోహన్ రెడ్డిని కలిసిన తిరుమలశెట్టి. కోటేశ్వరరావు



కోట జూలై 25 (శ్రీ చక్ర): ఎన్డీసీసీ మాజీ వైస్ చైర్మన్,ఊన ుగుంట పాలెం సొసైటీ చైర్మన్ నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి ని శనివారం కోట మండల తెలుగుదేశంపార్టీ ప్రధానకార్యదర్శితిరుమలశెట్టికోటేశ్వరరావు మర్యాదగా పూర్వకంగా కలిశారు. ఇటీవల ఉనుగంటపాలెం సొసైటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన నల్లపురెడ్డి. జగన్మోహన్ రెడ్డి ని శాలువా, పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన తిరుమల శెట్టి కోటేశ్వరరావు పార్టీ బలోపేతానికి సమర్థవంతంగా కృషి చేస్తారని ఈయన గతంలో కూడా రెండుసార్లు కోట పట్టణ అధ్యక్షుడిగా నియోజకవర్గ అధికార ప్రతినిధిగా 27 సంవత్సరా లుగా తెలుగుదేశం పార్టీలో ఉన్నారని ఎంతో బాధ్యతగా పనిచేస్తారని తెలిపారు.

# సీఎం సహాయ నిధి ఆర్థిక వెనుకబాటు ఉన్న వారికి వరం : ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



పిచ్చాటూరు,జూలై 26(శ్రీచక్ర):బాధిత కుటుంబాలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. శనివారం పిచ్చాటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జీవిత అనే బాలిక తండ్రి జయచంద్ర కు రూ. 2,70,406 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిచ్చాటూరు మండలం వెంగలత్తూరు గ్రామానికి చెందిన చిన్నారి జీవిత తీవ్ర అనారోగ్యంతో బాధపడి చికిత్స అనంతరం కోలుకుంది. చిన్నారి చికిత్స కోసం అప్పులు చేసిన తండ్రి జయచంద్ర తనను ఆశ్రయించి ఆదుకోవాలని కోరారన్నారు. వెంటనే చిన్నారి ఆసుపత్రి ఖర్చులతో కూడిన బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయగా వెంటనే మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. తన అభ్యర్థన మేరకు చిన్నారి జీవిత వైద్య ఖర్చుల మొత్తం రూ. 2,70,406 లను మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ డి ఇళంగోవన్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దు రాజు,రాజేశ్వరి,రాజేంద్రన్, డిల్లీబ్బాబు,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిమ్మనాయుడుపాలెంలో ఇంటింటికి టీడీపీ డోర్ టూ డోర్ ప్రచారం

కోట జూలై 26 (శ్రీ చక్ర) : కోట మండలం తిమ్మనాయుడుపాలెం నందు "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమము ఇంటింటికి తెలుగుదేశం పార్టీ "డోర్ టు డోర్" ప్రచారంను శనివారం నిర్వహించడం జరిగింది. గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాలు మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు"మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ బూత్ - కో-కన్వీనర్ నాగభూషణం, గ్రామ కమిటీ సభ్యులు మర్రి శ్రీనివా సులు,మహిళా నాయకురాలు రాజేశ్వరి,రోహిత్, గ్రామస్తులు, ఇంటింటికి తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో కొత్తగా లక్ష మందికి ఫించన్లు

గుంటూరు, జూలై 26, ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. భర్త చనిపోయిన వెంటనే వితంతువుకు పింఛన్ అందించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గతంలో వైసిపి ప్రభుత్వం ఈ విధానాన్ని నిలిపివేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది లబ్ధిదారులు ఎదురుచూపులు చూస్తూ వచ్చారు. అటువంటి వారికి శుభవార్త చెప్పింది ఏపీ ప్రభుత్వం. 2023 డిసెంబర్ 1 నుంచి 2024 అక్టోబర్ 31 మధ్య భర్త చనిపోయిన భార్యలకు పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం దరఖాస్తులు తీసుకుంది. అర్హులంతా వారి పత్రాలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారు. భర్త పింఛన్ ఐడి, మరణ ధ్రువ పత్రం ఇవ్వడంతో వాళ్లను అర్హుల జాబితాలో చేర్చారు. వాస్తవానికి వీరందరికీ.. జూన్ 12న కూటమి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చి ఏడాది అయిన క్రమంలో పింఛన్లు ఇవ్వాలనుకున్నారు. కానీ వాయిదా పడింది. జూలై మొదటి వారంలో పింఛన్లు ఇస్తామని ప్రకటించారు. కానీ మళ్ళీ వాయిదా పడింది. అయితే ఆగస్టు 1న మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వీరందరికీ పింఛన్లు అందించనున్నారు. ఆగస్టు 1న కొత్తగా లక్ష వరకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. దీంతో ప్రభుత్వం పై ప్రతినెలా రూ.43.66 కోట్ల భారం పడనుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రావు తెలిపారు. అయితే ఇకనుంచి భర్త చనిపోయిన వెంటనే ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకుంటే భార్యకు వితంతు పింఛను దక్కనుంది. ఇదో నిరంతర ప్రక్రియగా చేపట్టనుంది కూటమి ప్రభుత్వం.మరోవైపు దివ్యాంగులకు సంబంధించి పింఛన్ల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బోగస్ ధ్రువపత్రాలతో పింఛన్లు పొందుతున్నట్లు ఆరోపణలు వచ్చిన క్రమంలో ప్రభుత్వం తనిఖీలు చేపట్టింది. గత ప్రభుత్వంలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో వేలాదిమంది దివ్యాంగ పింఛన్లు పొందారని గుర్తించింది. అటువంటి వారి పింఛన్లు తొలగించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 7.86 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారు. వీరిలో కొందరు నెలకు 6000 రూపాయల చొప్పున పింఛన్ తీసుకుంటున్నారు. అయితే చాలామందికి వైకల్యం లేకపోయినా.. ధ్రువపత్రాలు సృష్టించి అక్రమంగా తీసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మానసిక సమస్యలతో పాటు వినికిడి లోపం ఉందంటూ తప్పుడు ధ్రువపత్రాలతో పింఛన్లు పొందుతున్నట్లు తనిఖీల్లో తేలింది. అటువంటి వారిలో చాలామంది అనర్హులు ఉన్నారని.. త్వరలోనే సచివాలయాల వారిగా జాబితాలు ప్రదర్శించనున్నట్లు తెలుస్తోంది. ఒకటి రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ రానుంది.

# బెజవాడ మెట్రో డిటైల్స్

విజయవాడ, జూలై 26, ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖ మెట్రో ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చింది. జూలై 25న ప్రాజెక్టులకు టెండర్లు పిలుస్తోంది ప్రభుత్వం. ఈ క్రమంలో ప్రజలకు దీనిపై ఆసక్తి నెలకొంది. విజయవాడ మెట్రోలో ఏయే రూట్లలో వెళ్తాయి? విజయవాడ మెట్రోను పరిశీలిస్తే ఇది 66.2 కిలోమీటర్లు. దీన్ని ఫేజ్ 1ం, ఫేజ్ 1ః, ఫేజ్ 2ః మూడు భాగాలు చేశారు. ఫేజ్ 1ం: గన్నవరం బస్టాండ్ నుంచి విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకు ఉంటుంది. దీని పొడవు 25.9కి.మీ. ఇందులో 23 కిలోమీటర్లు ఎలివేటెడ్ మెట్రో ఉంటుంది. అంటే హైదరాబాద్‌లో ఉన్నట్టు రోడ్డు పైన పిల్లర్లు వేసి ఆ పైన రైలు ట్రాక్ ఉంటుంది. 2.9 కిలోమీటర్ల మేర మాత్రం అండర్ గ్రౌండ్ మెట్రో ఉంటుంది. యోగాశ్రం, గన్నవరం ఎయిర్ పోర్టు, కీసరపల్లి దగ్గర అండర్ గ్రౌండ్ మెంట్రో ఉంటుంది. ఫేజ్ 1ం రూట్, స్టాప్స్.. గన్నవరం బస్టాండ్, గన్నవరం, యోగాశ్రం, గన్నవరం ఎయిర్ పోర్టు, కీసరపల్లి, వేల్పూరు, గూడవల్లి, శ్రీచైతన్య కాలేజ్, నిడమానూరు రైల్వే స్టేషన్, నిడమానూరు, ఎనికేపల్లి, ఎంబీటీసెంటర్, ప్రసాదంపాడు, రామవరప్పాడు రింగ్, గుణదల, పడవలరేవు, మాచవరం డౌన్, సీతారాంపురం సిగ్నల్, బీసెంట్ రోడ్, రైల్వే స్టేషన్ ఈస్ట్, రైల్వే స్టేషన్ సౌత్, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్. (అంటే ఒక రకంగా ఇది ఏలూరు రోడ్ రూట్ )ఫేజ్ 1ః : విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు ఉంటుంది. దీని పొడవు 12.5 కి.మీ. మొత్తం ఎలివేటెడ్ కారిడార్ ఉంటుంది. భూగర్భంలో ఏమీ ఉండదు. ఫేజ్ 1ం రూట్, స్టాప్స్ : పండిట్ నెహ్రూ బస్టాండ్, విక్టోరియా మ్యూజియం, మున్సిపల్ స్టేడియం. టిక్కల్ రోడ్, బెంజ్ సర్కిల్, ఆటో నగర్, అశోక్ నగర్, కృష్ణా నగర్, కానూరు సెంటర్, తాడిగడప, పోరంకి,పెనమలూరు వరకు ఉంటుంది. (అంటే ఇది ఒక రకంగా బందర్ రోడ్ రూట్). ఫేజ్ 1 మొత్తం 38.4 కిలోమీటర్లుఫేజ్ 2 : ఫేజ్-2 విషయానికి వస్తే విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి రిజర్వాయర్ స్టేషన్ వరకు ఉంటుంది. దీని పొడవు 27.8 కిలోమీటర్లు. ఇందులో కేవలం 4.7 కిలోమీటర్లు మాత్రమే ఎలివేటెడ్ కారిడార్. మిగిలిన 23.1 కిలోమీటర్ల రైలు మాత్రం అండర్ గ్రౌండ్ లోనే ఉంటుంది. అంటే బస్టాండ్ నుంచి అమరావతిలోకి ఎంట్రీ అయ్యేవరకు ఎలివేటెడ్ రాడార్ ఉ



ంటుంది. అమరావతిలో మొత్తం అండర్ గ్రౌండ్ కారిడార్. ఫేజ్ 2లో కృష్ణానది మీద బ్రిడ్జిని కూడా నిర్మించాల్సి ఉంటుంది. ఫేజ్ 2 రూట్, స్టాప్స్ : విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, మహానాడు, కృష్ణా కెనాల్ జంక్షన్, పొల్కంపాడు, ఉండవల్లి సెంటర్, ఉండవల్లి, వెంకటపాలెం (తూర్పు), వెంకటపాలెం (పశ్చిమం), తాళ్లాయపాలెం, మందడం, ఉద్ధండరాయునిపాలెం, లింగాయపాలెం, ది స్క్వేర్ స్టేషన్, సెంట్రల్ పార్క్ స్టేషన్, సెరిమోనియల్ స్పేస్ స్టేషన్, అసెంబ్లీ స్టేషన్, ఎఫ్ జీ స్టేషన్, జీహెచ్‌స్టేషన్, అమరావతి రిజర్వాయర్ స్టేషన్ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకారం.. విజయవాడ మెట్రో ఫేజ్ 1, ఫేజ్ 2 మొత్తం కలిపి 66.2 కిలోమీటర్లు. ప్రస్తుతం దీంట్లో ఫేజ్ 1 మీద ముందుకు వెళ్లనుంది ప్రభుత్వం. దీనికోసం రూ.10,118 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టుకు టెండర్లు పిలవనుంది. దీన్ని ఎప్పటిలోపు కంప్లీట్ చేయాలి? అనే అంశం టెండర్లలో పొందుపరచనుంది ప్రభుత్వం.మూడేళ్లలో పూర్తి మెట్రో రైల్ ప్రాజెక్ట్ ను రానున్న మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. 2014 ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం విశాఖపట్టణం, విజయవాడలలో మెట్రో రైల్ ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉందన్నారు. ఫీజుబులిటీ రిపోర్టు స్టడీ చేయడానికి ఆరు నెలలు సమయం పట్టిందన్నారు. కేంద్రం అనుమతించిన మేరకు మెట్రో రైల్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. విశాఖపట్టణంలో మెట్రో రైల్ కు టెండర్లు ఇవ్వడం జరిగిందని, నేడో, రేపో విజయవాడ మెట్రోకు టెండర్లు పిలవటం జరుగుతుందని నారాయణ తెలిపారు. కేంద్రం మెట్రో రైల్ నిర్మాణానికి పాలసీ మార్చిందని మారిన పాలసీ ప్రకారం మెట్రో నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. అందుకనుగుణంగా నిన్న జరిగిన కేబినెట్ భేటీలో మెట్రో రైల్ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాగా 20 శాతం, కేంద్రం వాటాగా 20, మిగతాది కేంద్రం అనుమతితో సాఫ్ట్ లోన్ ను 30 సంవత్సరాల కాలపరిమితితో తక్కువ వడ్డీ రేటుకు అంతర్జాతీయ సంస్థల నుంచి కేంద్రం అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పీజుబులిటీ చేపట్టి మెట్రో రైల్ నిర్మాణాన్ని చేపట్టకుండా పక్కన పడేసిందన్నారు. మా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందన్నారు. మెట్రో రైళ్ల నిర్మాణాలను బెంగళూరు, హైద్రాబాద్, నాగపూర్ తదితర ప్రాంతాల్లో చేపట్టడం జరిగిందని నారాయణ తెలిపారు.

# పెద్ద ప్రయత్నంలో సీఎం



విజయవాడ, జూలై 26, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భారీ ఆశలు పెట్టుకున్నారు. ఇప్పుడే నిర్మాణపనులు ప్రారంభమయ్యాయి. ప్రధానినరేంద్రమోదీ రీ లాంచ్ చేసిన తర్వాత అమరావతి పనులు వేగం అందుకున్నాయి. ఇక ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దేందుకు చంద్రబాబు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారు. శాశ్వత భవనాల నిర్మాణాన్ని మొదటిదశ పనులను మూడేళ్లలో పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇక ఈ లోపు అమరావతికి అవసరమైన సొబగులు అద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని ఉండేందుకు చంద్రబాబు డ్రీమ్ ప్రాజెక్టుకు వేగంగా అడుగులు పడుతున్నాయి.అందులో భాగంగా అమరావతిలో అంతర్జాతీయ ఎయిర్ పోర్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రస్తుతం విజయవాడకు గన్నవరం ఎయిర్ పోర్టు ఉన్నప్పటికీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను నిర్మించాలని కూడా డిసైడ్ అయ్యారు. ఇందుకోసం మరో నలభై వేల ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయి. రైతులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుంది. రైతులు కూడా తమ భూములను ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. అదే జరిగితే మొత్తం డెబ్బయి వేలఎకరాల్లో రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతుంది. ఇక కేంద్ర ప్రభుత్వ సంస్థలను కూడా అమరావతిలో నెలకొల్పేందుకు ఢిల్లీ పెద్దలతో నిరంతరం టచ్ లో ఉన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు ముందుకు వస్తే అదనపు ఆకర్షణగా నిలుస్తాయి. ఇక సాఫ్ట్ వేర్ కంపెనీలను కూడా అమరావతికి తీసుకు వచ్చేందుకు చంద్రబాబు తరచూ జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులతో సమావేశమవుతున్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. చేయాల్సిన ప్రయత్నాలన్నింటినీ చంద్రబాబు చేస్తూనే ఉన్నారు. పెట్టుబడుల కోసం రేపు సింగపూర్ కు బయలుదేరి వెళుతున్నారు. అయితే చుట్టుపక్కల ఉన్న హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి నగరాలను కాదని అమరావతికి రావాలంటే బిగ్ టాస్క్ అని చెప్పాలి. మరి చంద్రబాబు అటువంటి సమస్య నుంచి అమరావతిని ఎలా ముందుకు తీసుకెళతారన్నది ఆసక్తికరంగా మారింది

# 4 వైజాగ్ మెట్రోకు టెండర్లు.. ఇది ఏ రూట్‌లో వెళ్తుంది?

## స్టేషన్లు ఎక్కడెక్కడ ఉన్నాయ్..

విశాఖపట్టణం, జూలై 26,విశాఖ వాసులకు గుడ్‌న్యూస్. ఎన్నాళ్ల నుంచో వెయిట్ చేస్తున్న కల నెరవేరడానికి ముందడుగు పడింది. విశాఖ మెట్రోకు టెండర్లు పిలిచింది ఏపీ ప్రభుత్వం. జూలై 25న టెండర్లు పిలుస్తోంది. ఈ క్రమంలో విశాఖలో అసలు మెట్రో ఎక్కడి నుంచి మొదలవుతుంది? ఎక్కడి వరకు ఉంటుంది? అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ లిమిటెడ్ అందించిన సమాచారం ప్రకారం.. విశాఖ మెట్రోలో మొత్తం నాలుగు కారిడార్లు ఉంటాయి. మొత్తం 76.90 కి.మీ దూరం కవర్ చేస్తుంది.

మొదటి కారిడార్ : విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు. మొత్తం 34.23 కి.మీ.

మొదటి కారిడార్‌లో వచ్చే స్టేషన్లు: స్టీల్ ప్లాంట్, వడ్లపూడి, శ్రీనగర్, చిన్న గంటాడ, గాజువాక, ఆటోనగర్, బీహెచ్ఈఎల్, షీలానగర్, ఎయిర్ పోర్ట్, కాకాని నగర్, ఎన్ఏడీ జంక్షన్, మాధవధార, మురళీనగర్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, కంచరపాలెం, తాటిచెట్లపాలెం, అక్కాయపాలెం, గురుద్వారా, మద్దిలపాలెం, ఎంవీపీ కాలనీ, వెంకోజిపాలెం, హనుమంతవాక, ఆదర్ష్ నగర్, ఇందిరా గాంధీ జూపార్క్, ఎండాడ, క్రికెట్ స్టేడియం, శిల్పారామం, మధురవాడ, కొమ్మాది.

రెండో కారిడార్ : గురుద్వారా నుంచి ఓల్డ్ పోస్టాఫీసు వరకు. మొత్తం 5.28 కి.మీ.

రెండో కారిడార్‌లో వచ్చే స్టేషన్లు: గురుద్వారా, ద్వారకానగర్, ఆర్టీసీ కాంప్లెక్స్, డాబా గార్డెన్, సరస్వతి సర్కిల్, పూర్ణ మార్కెట్, ఓల్డ్ పోస్టాఫీస్.

మూడో కారిడార్ : తాటిచెట్లపాలెం నుంచి ఆర్కే బీచ్ వరకు. మొత్తం 6.91 కి.మీ.

మూడో కారిడార్‌లో వచ్చే స్టేషన్లు : తాటిచెట్లపాలెం, న్యూ రైల్వే కాలనీ, విశాఖ రైల్వే స్టేషన్, అల్లిపురం జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్, సంపత్ వినాయక్ టెంపుల్, సిరిపురం, ఆంధ్రా యూనివర్సిటీ, చిన వాల్తేర్ / ఆర్కే బీచ్.

నాలుగో కారిడార్ : కొమ్మాది నుంచి భోగాపురం వరకు. మొత్తం 30.48 కి.మీ.

నాలుగో కారిడార్లో వచ్చే స్టేషన్లు : కొమ్మాది, మరికవలస, పరదేశిపాలెం, బోయపాలెం, గంభీరం, వేములవలస, పెద్దిపాలెం, ఆర్ తాళ్లవలస, తగరపువలస, మహారాజపేట, పోలిపల్లె, సరవిల్లి, భోగాపురం ఎయిర్ పోర్ట్.

విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టులో ప్రస్తుతం తొలిదశ కింద రూ.11,498 కోట్ల విలువైన పనులకు ఏపీ ప్రభుత్వం టెండర్లు పిలుస్తోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యంతో ప్రాజెక్టును నిర్మించనున్నాయి. దీన్ని ఎప్పటిలోపు పూర్తి చేయాలనే అంశం టెండర్లలో ఫైనల్ చేయనుంది ప్రభుత్వం.

మూడేళ్లలో మొదటి దశ పూర్తి

విశాఖపట్టణం మెట్రో రైల్ నిర్మాణాలు విశాఖపట్టణం మహానగర అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రెండు పేజీల్లో పనులు చేపట్టడం జరుగుతుందని మొదటి పేజ్ లో మొత్తం 46 కిమీ మెట్రో లైన్ నిర్మాణం 42 స్టేషన్లతో మొత్తం రూ. 11,490 కోట్ల అంచనాతో మూడు క్యారిడార్ల లో మెట్రో రైల్ నిర్మాణం. మొదటి కారిడార్ ను స్టీల్ ప్లాంట్ గేటు నుంచి కొమ్మాది జంక్షన్ వరకు 34.40 కిమీ మెట్రో లైను 29 స్టేషన్ల తో నిర్మాణం... రెండో కారిడార్ గురుద్వారా జంక్షన్ నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వరకు 5.7 కిమీ మెట్రో లైను ఆరు స్టేషన్ల తో నిర్మాణం, కారిడార్ మూడు ను తాడిచెట్ల పాలెం నుంచి చినవాల్తేరు వరకు 6.75 కిమీ మెట్రో లైను 7 మెట్రో స్టేషన్లతో నిర్మాణాలు చేపట్టనున్నారు.విశాఖ, విజయవాడ మెట్రో రైళ్ల నిర్మాణం, పర్యవేక్షణ, సాంకేతిక సహకారం కోసం కన్సల్టెన్సీతో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణా రెడ్డి ల మధ్య అవగాహన ఒప్పందాన్ని మంత్రి నారాయణ సమక్షంలో ఒప్పందంపై సంతకాలు చేసిన ప్రతినిధులు. విజయవాడ మెట్రో డిజైన్ లు, సాంకేతికత, పనుల పర్యవేక్షణ కు టిప్సాతో, విశాఖ కు శిస్ట్రా కన్సల్టెన్సీలతో ఎంఓయూ కుదుర్చుకున్నామని తెలిపారు.

# వందనం...అయోమయం

ఏలూరు, జూలై 26, తల్లికి వందనం పథకం అనేక మందికి అందలేదు. అనేక కారణాలతో పథకం వారికి అందకపోవడంతో గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తల్లికి వందనం పథకం కింద ఏడాదికి పదమూడు వేల రూపాయలు ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వం ఇస్తున్న నేపథ్యంలో అన్ని అర్హతలున్నా తమకు పథకం నగదుఅందలేదని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. సాంకేతిక కారణాలను చూపి వారికి నగదు జమ చేయలేదు. దీంతో రాష్ట్ర వ్యాప్తగా తల్లికి వందనం కోసం తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. తల్లుల ఖాతాల్లోకి తల్లికి వందనం నగదు ఇంకా జమకాక పోవడంతో తల్లిదండ్రులు రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో ఆందోళన చెందుతున్నారు. గ్రామ సచివాలయం సిబ్బందికి వెళ్లి ఫిర్యాదు చేసినా తాము ఫిర్యాదును రెయిజ్ చేశామని, కొద్దిరోజులు ఓపిక పట్టాలని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు.అయినా సరే తల్లికి వందనం పథకం నగదు జమ కావడంతో ఆలస్యం అవుతుండటంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ లో ఒకటైన తల్లికి వందనం పథకం ఇంకా కొంతమంది తల్లుల ఖాతాలోకి జమ కాక పోవడాన్ని ప్రశ్నిస్తున్నారు.సచివాలయం దగ్గరికి వెళ్లి తల్లికి వందనం నగదు మాకు జమ కాలేదని అడిగితే కొంతమందికి విద్యుత్తు బిల్లు మూడు వందల యూనిట్లు దాటడం అని చూపిస్తుందని చెబుతున్నారు. అయితే అత్యధికంగా వచ్చిన విద్యుత్తు బిల్లులకు సంబంధించి విద్యుత్తు శాఖ అధికారుల వద్దకు వెళ్లి అడిగితే వారు మాత్రం అక్కడ అప్ డేట్ అయిందని చెబుతున్నారు. తల్లిదండ్రులు కరెంట్ ఆఫీస్ లో క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకుని మరలా సచివాలయం దగ్గరికి వచ్చి సమర్పించినా కానీ నగదు జమ కావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సచివాలయంలో ఇంకా నగదు ఎందుకు జమ కాలేదని అడిగితే తాము గ్రీవెన్స్ పెట్టామని, అది అలాగే ఉందని చెబుతున్నారు. విద్యుత్తు శాఖ సిబ్బంది దీనికి సంబంధించిన డేటా ప్రభుత్వానికి ఇంకా అందించారో లేదు తెలియదంటున్నారు. గ్రీవెన్స్ లో మాత్రం కంప్లైంట్ అలాగే ఉండటంతో నగదు జమ కావడం లేదు. దీనిపై ప్రజాప్రతినిధులతో పాటు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటికి వస్తున్న ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు




# లిక్కర్ స్కాం...రంగంలోకి ఈడీ

నెల్లూరు, జూలై 26, సిట్ దర్యాప్తు నడుస్తూనే ఉంది. ఇప్పటివరకు 12 మంది అరెస్ట్ అయ్యారు. ఏకంగా ఓ ఎంపీ జైలుకెళ్లారు. కనిపించకుండా పోయిన ఆ తొమ్మిది మందిని రప్పించే స్కెచ్ వేస్తున్నారు. నెక్ట్ ఓ పెద్ద నేత వంతు రావడం పక్కా అంటున్నారు. సరిగ్గా ఇదే టైమ్‌లో ఈడీ ఎంటర్ అయింది. దీంతో ఏపీ లిక్కర్ కేసు మరింత పీక్ లెవల్‌కు చేరుకుంది. ముడుపుల వ్యవహారంపై కూపీ లాగేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగడంతో..వేడి రాజుకుంటోంది. ఏపీ లిక్కర్ కేసు ఇంకా స్ట్రాంగ్ కానుందా.? ఏపీ లిక్కర్ కేసు కీలక మలుపు తిరుగుతోంది. వేల కోట్ల ముడుపులు, విదేశీ లింకులు, హవాలా లావాదేవీలంటూ ఆరోపణలున్న ఈ కేసులో ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. మరోవైపు కొందరు నిందితులపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసింది సిట్. విదేశాలకు వెళ్లిపోయిన వారిని రప్పించేందుకు అవసరమైతే ఇంటర్‌పోల్ హెల్ప్ తీసుకునే ప్లాన్ చేస్తోందట సిట్. కేసులో కీలకమైన 12 మంది అరెస్టు అయ్యారు. 9 మంది కీలక నిందితులు విదేశాలకు వెళ్లిపోయారు.లిక్కర్ స్కామ్‌లో కీ రోల్ ప్లే చేశారని అలిగేషన్స్ ఫేస్ చేస్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ అయి రాజమండ్రి జైల్లో ఉన్నారు. ఆయన అరెస్ట్ అయినప్పటి నుంచే బిగ్‌బాస్‌గా చెప్తున్న వ్యక్తి చుట్టూ కూడా ఉచ్చు బిగుస్తోందన్న ప్రచారం మొదలైంది. ఇంకో నెల రోజుల్లోనే అసలు సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతను ఈ కేసులో రౌండప్ చేస్తారని ఇన్ సైడ్ టాక్. సరిగ్గా ఇదే టైమ్‌లో ఈ కేసులో ఈడీ ఎంటర్ అయింది. శర్వాణీ ఆల్కో బ్రూ కంపెనీ డైరెక్టర్ చంద్రారెడ్డిని విచారణకు పిలిచింది.వైసీపీ హయాంలో భారీగా లిక్కర్ ఆర్డర్లు పొందిన కంపెనీల్లో శర్వాణీ సంస్థ ఒకటి అంటున్నారు. ఈ వివరాలను సిట్ చార్జిషీటులో ప్రస్తావించిందట. శర్వాణీ కంపెనీ డైరెక్టర్ చంద్రారెడ్డికి ఎంపీ మిథున్ రెడ్డితో సహా పలువురు వైసీపీ నేతలతో సంబంధాలున్నాయంటున్నారు. సిట్ పలుసార్లు ఆయనకు నోటీసులు ఇచ్చినా విచారణకు రాలేదు. ఇప్పుడు..అదే చంద్రారెడ్డికి ఈడీ నుంచి పిలుపు వచ్చింది. అయితే ఈ స్టేజ్‌లో లిక్కర్ వ్యవహారంలో ఈడీ ఎంటర్ అవడం అతిపెద్ద డెవలప్‌మెంట్‌గా చెప్పొచ్చు.ఇన్నాళ్లూ సిట్ దర్యాప్తు సాగుతుండగా, ఈడీ ఎందుకు జోక్యం చేసుకోలేదని టీడీపీ ప్రశ్నిస్తూ వచ్చింది. బీజేపీ వైసీపీ పెద్దలను కాపాడుతోందనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే పీఎంఎల్ఏ కింద ఇప్పుడు ఈడీ దర్యాప్తు స్టార్ట్ చేయడంతో ఈ అనుమానాలకు తెరపడినట్లయింది. శర్వాణి డిస్టిలరీస్ డైరెక్టర్ చంద్రారెడ్డికి నోటీసులు జారీతో లిక్కర్ వ్యవహారంలో మనీ లాండరింగ్‌పై ఈడీ ఫోకస్ పెట్టింది.ఇప్పటికే లిక్కర్ కేసు ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తోంది. మిథున్‌రెడ్డి అరెస్ట్‌తో వైసీపీలో ఆందోళన ఇంకా ఎక్కువవుదన్న టాక్ వినిపిస్తోంది. త్వరలోనే ఈ కేసుపై సిట్ పూర్తిస్థాయి చార్జిషీట్ దాఖలు చేయనున్న నేపథ్యంలో..ఈ స్టేజ్‌లో ఈడీ ఎంటర్ అయిందంటే ఈ కేసు మరింత జఠిలంగా మారే అవకాశం కనిపిస్తోంది. సిట్ అలిగేషన్స్ నుంచి తప్పించుకుని బెయిల్ తెచ్చుకున్నా..ఈడీ కేసులు మాత్రం నిందితులకు తలనొప్పిగా మారడం పక్కా. మనీలాండరింగ్ అంటూ ఈడీ కేసు పెడితే నిందితులు మరింత ఇరకాటంలో పడిపోయినట్లే. బెయిల్ దొరకడం కూడా అంత ఈజీ కాదు.ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఏం జరిగిందో..నిందితులు బెయిల్ కోసం ఎంత కష్టపడాల్సి వచ్చిందో తెలియనిది కాదు. అయితే అసలు సూత్రధారి అరెస్ట్ ఒక్కటే బాకీ ఉందంటూ ప్రచారం జరుగుతున్న వేళ ఈడీ రాక వైసీపీలో గుబులు పట్టిస్తోందట. వైసీపీ బిగ్‌బాస్‌ను ఈడీ కేసులో ఇరికించే కుట్ర జరుగుతుందన్నది వైసీపీ అనుమానం. ఈడీ దర్యాప్తు స్పీడప్ అయితే.. ఈ కేసు ఎవరి టార్గెట్‌గా ముందుకు కదులుతుందనేది మరింత క్లారిటీ రానుంది. ఇప్పటికైతే ఆరోపణలు ఎదుర్కొన్న కీలక వ్యక్తులు అందరూ అరెస్ట్ అయ్యారు. ఇక ఒక్కరిద్దరు మాత్రమే మిగిలి ఉన్నారని అంటున్నారు టీడీపీ నేతలు.

# స్కూటరిస్టుపై దాడికి యత్నించిన చిరుత

## తృటిలో తప్పించుకున్న ప్రయాణికులు

తిరుపతి,తిరుపతి జూపార్క్ రోడ్డులో చిరుత బైకుపై వెళ్తున్న వ్యక్తిపై దాడికి యత్నించింది. స్కూటరిస్టు స్పీడ్ గా వెళ్లడంతో ప్రమాదం నుంచి బయటపడ్డాడు. సుమారు రాత్రి 7.24 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మరో వైపు అరవింద్ ఆసుపత్రి వద్ద రాత్రి 12 గంటల సమయంలో కనిపించిందని స్థానికులు అంటున్నారు. చిరుత దాడి చేస్తున్న వీడియో ను వెనుక వైపు నుంచి వస్తున్న కారులోని కొందరు వీడియో తీశారు. గతంలోకూడ పలు సార్లు ప్రయాణికులపై దాడికి చిరుత

ప్రయత్నించింది.

# స్పోర్ట్స్ న్యూస్

# లీగ్ మ్యాచ్‌ల నిర్వహణకు ఏకసభ్య కమిటీ.. హెచ్‌సీఏకు హైకోర్టు ఆదేశం

### 28 వరకు సెలక్షన్ కమిటీలను ఎంపిక చేయొద్దు

హైదరాబాద్, జులై 26 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) నిర్వహణపై ఆరోపణలు వచ్చినందున ఈనెల 28వ తేదీ వరకు సెలక్షన్ కమిటీని ఎంపిక చేయవద్దని హైకోర్టు మధ్యంతర ఆదేశాలను జారీ చేసింది. 2024-26 సంవత్సరాలకు లీగ్ మ్యాచ్‌ల నిర్వహణ పర్యవేక్షణ బాధ్యతలను చూసేందుకు హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావుకు అప్పగించింది. గతంలో జస్టిస్ లావు నాగేశ్వర్‌రావు పర్యవేక్షణలో జరిగినట్లుగానే ఈసారి జస్టిస్ పి.నవీన్‌రావు ఆధ్వర్యంలో లీగ్ మ్యాచ్‌లు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక మధ్యంతర ఆదేశాలను జారీ చేశారు. హెచ్‌సీఏ ఆర్థిక వ్యవహారాల్లో జరిగిన అక్రమాలపై సీబీఐతో దర్యాప్తునకు ఆదేశించాలంటూ సఫిల్‌గూడ క్రికెట్ అసోసియేషన్ వేసిన పిటిషన్‌లోని ఆరోపణలకు వివరణ ఇవ్వాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను ఈనెల 28వ తేదీకి వాయిదా వేశారు. తదుపరి విచారణ వరకు సెలక్షన్ కమిటీలను ఎంపిక చేయరాదన్నారు.

# శుభ్‌మన్ గిల్ చెత్త కెప్టెన్సీ వల్లే టీమిండియాకు ఈ పరిస్థితి: మాజీ క్రికెటర్




టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ నాజర్ హుస్సేన్ విమర్శలు గుప్పించాడు. శుభ్‌మన్ గిల్ చెత్త కెప్టెన్సీ కారణంగానే ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో టీమిండియా వెనుకంజలో నిలిచిందన్నాడు. మూడో రోజు ఆటలో శుభ్‌మన్ గిల్ వ్యూహాత్మక తప్పిదాలు చేశాడని, వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రాలను సరిగ్గా వాడుకోలేకపోయాడని తెలిపాడు. గిల్ తప్పిదాలు.. ఇంగ్లండ్ బ్యాటర్లకు కలిసొచ్చాయని అభిప్రాయపడ్డాడు. మూడో రోజు ఆటను విశ్లేశిస్తూ ది డెయిలీ మెయిల్‌కు రాసిన కథనంలో నాజర్ హుస్సేన్.. గిల్ తప్పిదాలను ప్రస్తావించాడు. 'ఈ మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసిన బెన్ స్టోక్స్ బ్రియాన్ స్టాథమ్ ఎండ్‌ను బౌలింగ్ చేశాడు. ఈ ఎండ్‌లో అతను బౌన్స్ రాబట్టాడు. కానీ బుమ్రా మాత్రం సర్ జిమ్మీ అండర్సన్ ఎండ్ నుంచి ఎక్కువగా బౌలింగ్ చేశాడు. రెండో రోజు టీ బ్రేక్ అనంతరం సూర్యుడు బయటకు రావడంతో పిచ్ పూర్తిగా ఫ్లాట్‌గా బ్యాటింగ్‌కు అనుకూలంగా మారింది. కానీ భారత్ మాత్రం వాషింగ్టన్ సుందర్‌పై నమ్మకం ఉంచలేకపోయింది. 69వ ఓవర్ వరకు అతనికి బంతినివ్వలేదు. దాంతో ఇంగ్లండ్ భారీ భాగస్వామ్యాన్ని నమోదు చేసింది. సుందర్‌కు బౌలింగ్ ఇవ్వకపోవడం నాకు ఆశ్చర్యం వేసింది. లార్డ్స్ టెస్ట్‌లో నాలుగు వికెట్లు తీసి.. విజయం సాధిస్తామని ఆత్మవిశ్వాసంతో అన్న సుందర్‌పై నమ్మకం ఉంచలేదు. నేను ఇంత వరకు సుందర్‌లాంటి బౌలర్‌ను చూడలేదు. అతను ఇంగ్లండ్ కండిషన్స్‌లోనూ అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. గాలికి వ్యతిరేకంగా టర్న్ రాబడుతున్నాడు. బంతి అందుకోగానే అతను ప్రభావం చూపాడు. ఓలీ పోప్, హ్యారీ బ్రూక్‌లను వెనువెంటనే పెవిలియన్ చేర్చాడు. కానీ అతనితో ఆలస్యంగా బౌలింగ్ చేయించి గిల్ మూల్యం చెల్లించుకున్నాడు.'అని నాజర్ హుస్సేన్ తన కాలమ్‌లో రాసుకొచ్చాడు.

# అందుకే కుల్దీప్ యాదవ్‌ను తీసుకోలేదు: టీమిండియా బౌలింగ్ కోచ్



ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో టీమిండియా వెనుకంజలో నిలిచింది. వరుసగా రెండు రోజులు ఇంగ్లండ్ పూర్తి ఆధిపత్యం చెలాయించి మ్యాచ్‌పై పట్టు బిగించింది. బాజ్ బాల్ బ్యాటింగ్‌తో చెలరేగి ఇంగ్లండ్ భారీ స్కోర్ నమోదు చేసింది. ఇంగ్లండ్ బ్యాటర్ల ధాటికి భారత బౌలర్లు తేలిపోయారు. ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయారు. దాంతో టీమిండియా మేనేజ్‌మెంట్ సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను తీసుకొని ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. కుల్దీప్ యాదవ్‌ను తీసుకోకపోవడం టీమిండియా చేసిన ఘోర తప్పిదమని విమర్శలు గుప్పించారు. అయితే ఈ విమర్శలపై టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ స్పందించాడు. కుల్దీప్ యాదవ్‌ను తీసుకోకపోవడానికి గల కారణాన్ని వెల్లడించాడు. బ్యాటింగ్ డెప్త్ కోసమే కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోలేదని స్పష్టం చేశాడు. మూడో రోజు మ్యాచ్ అనంతరం మాట్లాడిన మోర్నీ మోర్కెల్ భారత వైఫల్యానికి గల కారణాలను వెల్లడించాడు. 'కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవడంపై చర్చించాం. అతని రాకతో టీమ్ కాంబినేషన్ ఎలా ఉంటుందనేదానిపై సమాలోచనలు చేశాం. ఇంగ్లండ్‌పై విజయం సాధించాలంటే బ్యాటింగ్ ఆర్డర్ బలంగా ఉండాలని భావించాం. బ్యాటింగ్ డెప్త్ ఉంటేనే ఆధిపత్యం చెలాయించవచ్చనుకున్నాం. అందుకే కుల్దీప్ యాదవ్‌కు అవకాశం ఇవ్వలేకపోయాం. అతను వరల్డ్ క్లాస్ బౌలర్. ఎలాంటి పరిస్థితుల్లోనైనా బౌలింగ్ చేసి వికెట్ తీయగల సమర్థుడు. అతన్ని తుది జట్టులోకి తీసుకునేందుకు ఉన్న మార్గాలన్నింటినీ పరిశీలించాం. భవిష్యత్తులో ఆడించే ప్రయత్నం చేస్తాం.'అని మోర్నీ మోర్కెల్ తెలిపాడు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ వంటి కీలక బౌలర్లకు గాయాల బెడద ఉన్నప్పటికీ, తమ శక్తి మేరకు బాగానే బౌలింగ్ చేశారని మోర్నీ మోర్కెల్ అన్నాడు. రెండో రోజు ఆటతో పోలిస్తే, మూడో రోజు ఆటలో మా బౌలర్లు బాగానే బౌలింగ్ చేశారని.. వారు పెద్దగా పరుగులు ఇవ్వలేదని ఆయన అన్నారు. అయితే ఇలాంటి పిచ్‌లపై నిరంతరం బౌలింగ్ చేయడానికి చాలా శక్తి అవసరమని మోర్నె మోర్కెల్ స్పష్టం చేశారు. ముగ్గురు ఫాస్ట్ బౌలర్లు ఉండటంతోనే నాలుగో బౌలర్ అయిన శార్దూల్ ఠాకూర్‌కు ఎక్కువగా బౌలింగ్ చేసే అవకాశం దక్కలేదన్నాడు.

# పట్టుబిగించిన ఇంగ్లండ్.. ఓటమి దిశగా భారత్!

భారత్‌తో నాలుగో టెస్ట్‌లో ఇంగ్లండ్ పట్టు బిగించింది. జోరూట్(248 బంతుల్లో 14 ఫోర్లతో 150) భారీ శతకంతో పాటు ఓలీ పోప్(128 బంతుల్లో 7 ఫోర్లతో 71), బెన్ స్టోక్స్(134 బంతుల్లో 6 ఫోర్లతో 77 బ్యాటింగ్) అర్ధ సెంచరీలతో చెలరేగడంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 135 ఓవర్లలో 7 వికెట్లకు 544 పరుగులు చేసింది. క్రీజులో బెన్ స్టోక్స్‌తో పాటు లియామ్ డాసన్(21 బ్యాటింగ్) ఉన్నాడు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ రెండేసి వికెట్లు తీయగా.. సిరాజ్, బుమ్రా, అన్షుల్ కంబోజ్ తలో వికెట్ పడగొట్టారు. ఇంగ్లండ్ ఆధిక్యం ఇప్పటికే 186 పరుగులు చేరింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయవకాశాలు సన్నగిల్లాయి. డ్రా చేసుకోవడం మినహా భారత జట్టు ముందు మరో ఆప్షన్ లేదు. 225/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్‌కు ఓవర్‌నైట్ బ్యాటర్లు ఓలీ పోప్, జోరూట్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. అద్భుతంగా బ్యాటింగ్ చేసిన ఈ జోడీ.. భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంది. ఈ క్రమంలో ఓలీ పోప్ 93 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. జోరూట్ 99 బంతుల్లో అర్ధశతకాన్ని సాధించాడు. ఈ జోడీని విడదీసేందుకు శుభ్‌మన్ గిల్ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. దాంతో ఇంగ్లండ్ 332/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలో వాషింగ్టన్ సుందర్‌కు బంతిని అందించిన శుభ్‌మన్ గిల్..ఆశించిన ఫలితాన్ని అందించాడు. ఓలీ పోప్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చిన సుందర్.. నాలుగో వికెట్‌కు నమోదైన 144 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. ఆ వెంటనే డేంజరస్ హ్యారీ బ్రూక్(3)ను స్టంపౌట్ చేశాడు. అప్పటికే 80 ఓవర్లు పూర్తవ్వడంతో భారత్ కొత్త బంతిని తీసుకుంది. బెన్ స్టోక్స్‌తో జత కలిసిన జోరూట్.. తన జోరును కొనసాగించాడు. తనదైన శైలిలో బ్యాటింగ్ చేస్తూ పరుగుల మోత మోగించాడు. అన్షుల్ కంబోజ్ వేసిన 96వ ఓవర్ తొలి బంతిని బౌండరీకి తరలించిన జో రూట్ 178 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు స్టోక్స్ కూడా అతనికి అండగా నిలవడంతో ఇంగ్లండ్ 433/4 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఇంగ్లండ్ తన దూకుడు కొనసాగించింది. స్టోక్స్ 97 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతనికి క్రాంప్స్ రావడంతో 66 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వెనుదిరిగాడు. క్రీజులోకి జెమీ స్మిత్ రాగా.. జోరూట్ 246 బంతుల్లో 150 పరుగుల మార్క్ అందుకున్నాడు. జోరూట్‌ను జడేజా స్టంపౌట్‌గా పెవిలియన్ చేర్చగా.. స్మిత్‌ను బుమ్రా కీపర్ క్యాచ్‌గా ఔట్ చేశాడు. దాంతో స్టోక్స్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగాడు. క్రిస్ వోక్స్‌ను సిరాజ్ ఔట్



# టెస్ట్ క్రికెట్ నుంచి జస్ప్రీత్ బుమ్రా రిటైర్మెంట్.. మహ్మద్ కైఫ్ వీడియో సంచలనం!





ఇండియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా బౌలింగ్ అంతగా ప్రభావం చూపలేదు. దీంతో మూడో రోజు ఇంగ్లాండ్ బ్యాటర్లు భారీగా పరుగులు సాధించారు. టీమిండియాకు చెందిన ఇద్దరు కీలక బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ వికెట్ల కోసం చాలా కష్టపడ్డారు. ఈ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ అత్యంత ఆశ్చర్యం కలిగించింది. మూడో రోజు జస్ప్రీత్ బుమ్రా తన పాత ఫామ్‌లో అస్సలు కనిపించలేదు. బుమ్రా వేగం కూడా 125 నుంచి 130 కేఎంపీహెచ్ మధ్యనే ఉంది. ఇది సాధారణంగా ఎప్పుడూ కనిపించదు. టీమిండియా బుమ్రా నుంచి ఎక్కువ వికెట్లు ఆశిస్తున్నప్పటికీ.. ఈ స్టార్ బౌలర్ ఈ మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లో ఇప్పటివరకు కేవలం ఒక వికెట్ మాత్రమే తీయగలిగాడు. ఇప్పుడు జస్ప్రీత్ బుమ్రా గురించి మాజీ క్రికెట్ మహ్మద్ కైఫ్ వీడియో ఒకటి వెలుగులోకి వచ్చింది. ఆ వీడియోలో కైఫ్ బుమ్రా రిటైర్మెంట్ గురించి మాట్లాడారు. మూడో రోజు జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను చూసి మహ్మద్ కైఫ్ కూడా ఆశ్చర్యపోయాడు. దీని తర్వాత మహ్మద్ కైఫ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను షేర్ చేశాడు. ఈ వీడియోలో కైఫ్ ఇలా అన్నాడు. "జస్ప్రీత్ బుమ్రా భవిష్యత్తులో టెస్టు క్రికెట్ ఆడే అవకాశం లేదని నేను భావిస్తున్నాను. అతను తన శరీరంతో చాలా ఇబ్బందులు పడుతున్నాడు. టెస్టు క్రికెట్ నుండి రిటైర్ అయ్యే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లో అతని వేగం స్పష్టంగా కనిపించలేదు. అతను చాలా నిజాయితీ గల వ్యక్తి. తాను 100 శాతం ఇవ్వలేకపోతున్నానని, వికెట్లు తీయలేకపోతున్నానని అతనికి అనిపిస్తే, అతను స్వయంగా నిరాకరించవచ్చని నేను అనుకుంటున్నాను. వికెట్లు వచ్చినా రాకపోయినా, అతని వేగం 125-130 ఎజూష్ట్ర మాత్రమే ఉంది. అతను తీసిన ఒకే ఒక్క వికెట్ కూడా కీపర్ ముందు డైవ్ చేసి పట్టిన క్యాచ్ ద్వారా లభించింది. ఫిట్‌గా ఉన్న బుమ్రా వేగం ఇంత తక్కువగా ఉండదు. అతని బంతి చాలా వేగంగా వెళుతుంది." అని మహ్మద్ కైఫ్ పేర్కొన్నారు. ఇంగ్లాండ్ సిరీస్‌కు ముందు జస్ప్రీత్ బుమ్రా గురించి చాలా చర్చ జరిగింది. ఈ ఆటగాడు బాగా రాణిస్తే టీమిండియా సిరీస్‌ను గెలుస్తుందని, అయితే జస్ప్రీత్ బుమ్రా ప్రభావవంతంగా లేకపోతే గెలవడం కష్టమని భావించారు. బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేసినప్పుడు, ఇతర బౌలర్ల మద్దతు లభించకపోవడం తరచుగా కనిపిస్తుంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కూడా ఇలాంటిదే జరిగింది. మాంచెస్టర్ టెస్టులో బుమ్రా బౌలింగ్‌లో అంతగా పదును కనిపించలేదు. నాలుగో టెస్టులో ఇప్పటివరకు బుమ్రా 28 ఓవర్లు వేసి 95 పరుగులు ఖర్చు చేసి కేవలం ఒక వికెట్ మాత్రమే తీయగలిగాడు.

# టీ20 క్రికెట్‌లో చరిత్ర సృష్టించిన టిమ్ డేవిడ్.. తొలి ఆసీస్ ఆటగాడిగా!

వెస్టిండీస్ జట్టుతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌ను ఆస్ట్రేలియా 6 వికెట్ల తేడాతో గెలిచి సిరీస్‌ను 3-0తో కైవసం చేసుకుంది. టెస్ట్ తర్వాత టీ20 సిరీస్‌లో కూడా కంగారూ జట్టు వెస్టిండీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. సెయింట్ కిట్స్ లో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన ఓపెనర్ బ్రాండన్ కింగ్ 62 పరుగులు, షిమ్రాన్ హెట్మెయర్ 9 పరుగులు, రూథర్‌ఫోర్డ్ 12 పరుగులు చేసి ఔటయ్యారు. పావెల్(9), రొమారియో షెపర్డ్ చెరో 9 పరుగులతో ఆశించిన స్థాయిలో ఆడలేదు. మరో వైపు కెప్టెన్ షాయ్ హోప్ ధాటిగా ఆడి పరుగులు రాబట్టాడు. ఒక దశలో వికెట్లు పడినా.. షాయ్ హోప్ 26 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించి అద్భుతంగా ఆడాడు. దీంతో షాయ్ హోప్ 55 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఇందులో 8 బౌండరీలు, 6 సిక్సర్లు ఉన్నాయి. దీని ద్వారా వెస్టిండీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసింది. అనంతరం 215 పరుగుల విజయ లక్ష్యంతో ఆస్ట్రేలియా జట్టు బ్యాటింగ్‌కు దిగింది. ఆసీస్ కెప్టెన్ మిచెల్ మార్ష్ 5 బౌండరీలు కొట్టి 19 బంతుల్లో 22 పరుగులు చేశాడు. మ్యాక్స్‌వెల్ 7 బంతుల్లో 20 పరుగులు, జోష్ ఇంగ్లిస్ 6 బంతుల్లో 15 పరుగులు, కామెరూన్ గ్రీన్ 14 బంతుల్లో 11 పరుగులు చేశారు. ఒక దశలో ఆస్ట్రేలియా జట్టు 87 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి తడపడింది. అప్పుడు క్రీజులోకి వచ్చిన టిమ్ డేవిడ్ తన కెరీర్‌లో అత్యుత్తమ ఇన్నింగ్స్‌లో ఒకటి ఆడాడు. వెస్టిండీస్ బౌలింగ్‌ను సిక్సర్లు, బౌండరీలతో చిత్తు చేశాడు. 16 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన టిమ్ డేవిడ్ మెరుపులు మెరిపించాడు. దీంతో ఆస్ట్రేలియా జట్టు స్కోరు రాకెట్ వేగంతో పెరిగింది. చివరికి 37 బంతుల్లో సెంచరీ చేసి అదరగొట్టాడు. ఈ మ్యాచ్‌లో టిమ్ డేవిడ్ కేవలం 37 బంతుల్లోనే సెంచరీ సాధించి మెరుపు బ్యాటింగ్ చేశాడు. ఈ సమయంలో టిమ్ డేవిడ్ బ్యాట్ నుంచి 11 సిక్సర్లు, 6 ఫోర్లు వచ్చాయి. ఈ సమయంలో టిమ్ డేవిడ్ స్ట్రైక్ రేట్ 275.68గా ఉంది. దీంతో టిమ్ డేవిడ్ ఇప్పుడు టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ఆస్ట్రేలియా తరఫున అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ఆటగాడిగా నిలిచాడు.



# రోజూ తాగే నీటిలో జస్ట్.. చిటికెడు ఉప్పు కలిపి చూడండి..!!



ఉప్పులో ఉండే సోడియం శరీరంలో నీటి సమతుల్యతను కాపాడుతుంది. వ్యాయామం చేసిన తర్వాత లేదా ఎక్కువగా చెమట పట్టినప్పుడు, నీటిలో కొద్దిగా ఉప్పు వేసుకుని తాగితే శరీరం నీటిని సులభంగా గ్రహిస్తుంది. దీనివల్ల డీహైడ్రేషన్ సమస్య రాకుండా ఉంటుంది. శారీరక శ్రమ అధికంగా ఉన్నప్పుడు శరీరంలోని సోడియం, పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్లు కోల్పోతాం. ఉప్పు కలిపిన నీటిని తాగడం వల్ల ఆ ఎలక్ట్రోలైట్లను తిరిగి పొందవచ్చు. ఇది నరాల పనితీరును, కండరాల సంకోచాన్ని, సాధారణ కణ ప్రక్రియలను మెరుగుపరుస్తుంది." గర్భిణీ స్త్రీలు పనస పండు తింటే ఏం జరుగుతుందో తెలుసా..?"నరాల ఉత్తేజానికి, కండరాల సంకోచానికి సోడియం చాలా అవసరం. ఉప్పు కలిపిన నీటిని తాగడం ద్వారా తగినంత సోడియాన్ని శరీరానికి అందజేయవచ్చు. ఇది కండరాల నొప్పులను నివారిస్తుంది, నరాల పనితీరును మెరుగుపరుస్తుంది. రక్త ప్రసరణను మరింత సవ్యంగా సాగేలా చేస్తుంది. ఉప్పు డైజెస్టివ్ ఎంజైమ్‌లు, లాలాజలాన్ని ఉత్పత్తి చేస్తుంది. తద్వారా జీర్ణక్రియ ప్రారంభమవుతుంది. కాబట్టి, మనం తాగే నీటిలో చిటికెడు ఉప్పు వేసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. శరీరానికి కావాల్సిన పోషకాలు కూడా తగిన మోతాదులో అందుతాయి."ఆవు పాల బెనిఫిట్స్ తెలిస్తే తాగకుండా ఉండరు!"ఎక్కువ ఉప్పు రక్తపోటును పెంచుతుందనే విషయం మనందరికీ తెలిసిందే. అదే సమయంలో తక్కువ మోతాదులో, తగినంత ఉప్పును తీసుకోవడం వల్ల శరీరంలోని ద్రవాలు సమతుల్యంగా ఉంటాయి. ఇది రక్త పరిమాణాన్ని స్థిరంగా ఉంచుతుంది. దీనివల్ల రక్తపోటు కూడా నియంత్రణలో ఉంటుంది. ఉప్పులో ఉండే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు శరీరం నుండి విషాన్ని, హానికరమైన బ్యాక్టీరియాను తొలగించడంలో సహాయపడతాయి. ఉప్పు కలిపిన నీటిని తీసుకోవడం వల్ల శరీరం శుభ్రపడుతుంది. శరీరంలోని వ్యర్థాలను ఈ చిటికెడు ఉప్పు.. చెమట రూపంలో బయటికి పంపిస్తుంది. అవయవాల ఎ ని తీ ం ు న ు మెరుగుపరుస్తుంది. శరీరంలో సోడియం స్థాయి సరిగ్గా ఉంటే కార్టిసాల్, అడ్రినలిన్ వంటి హార్మోన్లు నియంత్రణలో ఉంటాయి. ఉప్పు కలిపిన నీటిని తీసుకోవడం వల్ల ఆ హార్మోన్లు అదుపులో ఉంటాయి. నిద్రపోయే ముందు కొద్దిగా ఉప్పు కలిపిన నీటిని తాగితే ఎంతో బెటర్. హాయిగా నిద్ర పడుతుంది."ఈ బస్సుల్లోనే మహిళలకు ఉచిత ప్రయాణం – పరిధి, మార్గదర్శకాలు..!!"ఉప్పులో ఉండే సహజ లవణాలు, అందులో ఉండే ఖనిజాలు చర్మానికి మేలు చేస్తాయి. మెగ్నీషియం, కాల్షియం వంటి ఖనిజాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఉప్పు కలిపిన నీటిని తాగడం వల్ల చర్మం తేమగా ఉంటుంది. స్కిన్ డ్రై నెస్ మటుమాయం అవుత ుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్ల సమతుల్యత సరిగ్గా ఉంటే కణాల శక్తి ఉత్పత్తికి సహాయపడుతుంది. నీటిలో కొద్దిగా ఉప్పు వేసుకోవడం వల్ల శరీరానికి శక్తి అందుతుంది. రోజంతా అలసట లేకుండా పనిచేయవచ్చు.

# ఆవు పాల బెనిఫిట్స్ తెలిస్తే తాగకుండా ఉండరు!



మానవ ఆహారంలో పాలు ఒక ముఖ్యమైన భాగం. ప్రతిరోజు మనం కచ్చితంగా పాలు, పాల పదార్థాలు ఆహారంలో భాగంగా తీసుకుంటాం. పాలలో క్యాల్షియం, ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అయితే గేదె పాలు కంటే ఆవు పాలల్లో చాలా ఎక్కువ పోషకాలు ఉంటాయి. ఆవు పాలు చాలా ఆరోగ్యకరమైనవి గా పరిగణించబడతాయి. ఆవు పాలలో ఫుల్ పోషకాలుఆవు పాలు చాలా ప్రత్యేకమైన ప్రయోజనాలు గలవి, అనేక పోషకాలను అందిస్తాయి. ఆవుపాలు కాల్షియంతో సమృద్ధిగా ఉండి, ఎముకలకు మంచి బలాన్ని ఇస్తాయి . ఆవు పాలలో ఉండే క్యాల్షియం కారణంగా దంతాలు కూడా బలంగా ఉంటాయి. ఆవు పాలు ప్రోటీన్‌ను అందిస్తాయి. కండరాల వృద్ధితోపాటు కండర నిర్మాణానికి సహాయపడతాయి. ఆవు పాలలో ః12 మరియు ఆ వంటి విటమిన్లు ఉంటాయి. ఇవి మొత్తం ఆరోగ్యానికి మద్దతునిస్తాయి. ఆస్టియోపోరోసిస్‌ను నివారించడంలో కీలకంపిల్లల కోసం, ఆవు పాలను ఇవ్వడం వారికి మంచి పోషకంగా చెప్పవచ్చు. ఆవు పాలు చిన్నారుల అభివృద్ధికి అవసరమైన పోషకాలను అందించడం ద్వారా వారి వృద్ధిలో సహాయ పడతాయి. పెద్దవారు ఎముకల సాంద్రతను నిర్వహించడంలో మరియు ఆస్టియోపోరోసిస్‌ను నివారించడంలో ఈ విధంగా పనిచేస్తాయి. ఆవు పాలలో పొటాషియం ఆరోగ్యకరమైన రక్తపోటు స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుంది. ఈ రోగాల నుండి విముక్తి హైబీపీని తగ్గిస్తుంది. ఆవు పాలు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. విటమిన్లు ఖనిజాలతో పుష్కలమైన ఆవుపాలు మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని వ్యాధుల బారి నుండి కాపాడతాయి. ఆవు పాలలో ఉండే ప్రోబయాటిక్స్ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. భారతదేశంలో, ఆవు పాలను తరచుగా సాంప్రదాయ వంటకాల్లో లేదా నేరుగా తీసుకుంటారు. రాత్రివేళ మీకీ లక్షణాలు కనిపిస్తున్నాయా? అయితే మీ కిడ్నీలు జాగ్రత్త!ఆవుపాలు కొందరికి అనారోగ్యం కూడా.. జాగ్రత్తమనదేశంలో అనేకమంది ఆవుపాలు యొక్క పోషక విలువలు వీటిని తాగడానికి ఇష్టపడతారు. అయితే కొంతమందిలో ఆవుపాలు అనారోగ్య సమస్యలను కూడా కలిగించవచ్చు. కొంతమంది వ్యక్తులు లాక్టోజ్ అసహనాన్ని అనుభవించవచ్చు. ఆవుపాలను తీసుకున్నప్పుడు వారికి జీర్ణ సమస్యల వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొంతమందికి ఆవుపాలు అలర్జీలకు కూడా కారణం కావచ్చు. కాబట్టి ఆవుపాలను తీసుకునేవారు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తీసుకోవడం మంచిది.

# ఇది తాగండి... కొవ్వు కర్పూరంలా కరిగిపోతుంది!



మెంతినీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మెంతుల్లో ఉండే ఔషధ గుణాల కారణంగా ఇవి ఆయుర్వేదం, ఇంటి చిట్కాలలో విస్తృతంగా వాడుతుంటారు. వీటిని రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం ఆ నీటిని తాగడం వల్ల వాటి పోషకాలు శరీరానికి అందుతాయి. మెంతినీరు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో చాలా ప్రసిద్ధి చెందింది. ఇందులో ఉండే కరిగే పీచు పదార్థం గెలాక్టోమన్నన్, కార్బోహైడ్రేట్లు చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. ఇది ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరిచి ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ముఖ్యంగా టైప్ 2 మధుమేహం ఉన్నవారికి ప్రయోజన కరంగా ఉంటుంది. ఆకలిని నియంత్రిస్తుందిమెంతి నీరు జీర్ణ సంబంధిత సమస్యలకు అద్భుతమైన నివారణ అని చెప్పొచ్చు. ఇందులో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని తగ్గించి, ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. మెంతి నీరు ఆకలిని నియంత్రించడంలో సహాయపడు తుంది. పీచు పదార్థం అధికంగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన ఎక్కువసేపు ఉండి తద్వారా అతిగా తినడాన్ని తగ్గిస్తుంది. జీవక్రియ (మెటబాలిజం) రేటును పెంచుతుంది, కేలరీలను సమర్థవంతంగా బర్న్ చేయడానికి సహాయపడుతుంది."స్వీట్ కార్న్ తింటున్నారా? ఈ విషయం తెలుసుకోండి!"మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుందిమెంతినీరు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడంలో సహాయపడుతుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది, తద్వారా గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మెంతులలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి, ఇవి కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, ఆర్థరైటిస్ వంటి పరిస్థితులలో నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. స్త్రీలలో బహిష్టు నొప్పుల ఉపశమనం పొందడానికి కూడా ఇది సహాయపడుతుంది. చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుందిమెంతినీరు శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది, ఇది చర్మాన్ని ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంచుతుంది. ఇందులో ఉండే విటమిన్లు, ఖనిజాలు జుట్టు పెరుగుదలకు, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి, చుండ్రును నివారించడానికి కూడా సహాయపడతాయి. మెంతినీరులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేసి అంటువ్యాధులు, వ్యాధుల నుండి రక్షణ లభిస్తుంది. ఒక టీస్పూన్ లేదా రెండు టీస్పూన్ల మెంతి గింజలను ఒక గ్లాసు నీటిలో వేయండి. రాత్రంతా నానబెట్టండి. ఉదయం, నానిన మెంతులను వడకట్టి, ఆ నీటిని ఖాళీ కడుపుతో తాగండి. మీరు కావాలంటే నానిన మెంతులను కూడా నమలవచ్చు లేదా వంటలలో ఉపయోగించవచ్చు.

# పల్లీలను రెగ్యులర్ గా తీసుకుంటున్నారా – ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!!

పల్లీలను మనం రెగ్యులర్ గా వినియోగిస్తాం. వంటకాల్లోనూ వాడకం ఎక్కువగా ఉంటుంది. మరి కొంత మంది పల్లీలను నేరుగా తినేందుకు ఇష్టపడతారు. పల్లీల్లో శరీరానికి శక్తి అందించే పోషకాలు ఉంటాయి. వీటిల్లో ఫైటిక్ యాసిడ్ ఉంటుంది. పల్లీలను తినటం వలన ప్రయోజనాలు ఉన్నా.. తీసుకునే విధానం లో మాత్రం నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. ఈ విధంగా తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయని చెబుతున్నారు. రోజూ ఒక కప్పు మోతాదులో పల్లీలను నీటిలో నానబెట్టి తినాలని పోషకాహార నిపుణులు చెబుతు న్నారు. ఈ కారణంగా వాటిల్లో ఉండే ఆరోగ్య కరమైన కొవ్వులు, ప్రొటీన్స్, విటమిన్లు బి3, బి9, బి1, బి6, బి5, ఇ, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషియం, జింక్, ఐరన్, కాపర్, మాంగనీస్, సెలీనియం వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. అందువల్ల పల్లీలను రోజూ తింటే పోషకాహార లోపం



ఏర్పడదు. శరీరానికి పోషణ లభిస్తుంది. పల్లీలను నీటిలో నానబెట్టి తినడం వల్ల సులభం గా జీర్ణం అవుతాయి. పలు పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. పల్లీలను వేయిం చి తినకూడదు. పల్లీలలో వృక్ష సంబంధ ప్రోటీన్లు ఉంటాయి. ఇవి కండరాలకు మరమ్మత్తులు చేస్తాయి. కండరాల నిర్మాణానికి దోహదపడతాయి. దీంతో శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. తెలుగు రాష్ట్రాల నుంచి మరో వందేభారత్ – రూట్, షెడ్యూల్ ఖరారు..!పల్లీలలో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా గుండె పనితీరు మెరుగు పడుతుంది. వీటిల్లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్ తగ్గేలా చేస్తాయి. దీంతో డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. షుగర్ ఉన్నవారు పల్లీలను తింటుంటే షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఇలా రోజూ నీటిలో నానబెట్టిన పల్లీలను తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే, జీర్ణ సమస్యలు ఎక్కువగా ఉన్న వారు మాత్రం పల్లీల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. కొద్ది మెత్తంలోనే తీసుకోవాలి. పరిమితి మించి తీసుకుంటే కొత్త సమస్యల బారిన పడాల్సి ఉంటుందని చెబుతున్నారు.

# గర్భిణీ స్త్రీలు పనస పండు తింటే ఏం జరుగుతుందో తెలుసా..?

గర్భధారణ సమయంలో ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. పనస పండు విషయానికి వస్తే, గర్భిణీ స్త్రీలు దీన్ని తినవచ్చు, పైగా దీనివల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి! పనసలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి, ఇవి తల్లికి, బిడ్డకు ఎంతో మేలు చేస్తాయి. పనస పండులోని పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలు:శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లు: పనసలో సహజసిద్ధమైన చక్కెరలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గర్భిణీ స్త్రీలకు తక్షణ శక్తిని అందిస్తాయి, అలసటను తగ్గిస్తాయి. జీర్ణక్రియకు సహాయం: ఫైబర్ అధికంగా ఉండే పనస, గర్భధారణ సమయంలో చాలా మంది ఎదుర్కొనే మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, ప్రేగు కదలికలను క్రమబద్ధీకరిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంపొందించడం: విటమిన్ సి పనసలో పుష్కలంగా ఉంటుంది. ఇది తల్లి, బిడ్డ ఇద్దరిలోనూ రోగనిరోధక శక్తిని పెంచుతుంది, అంటువ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది. రక్తపోటు



నియంత్రణ: పనసలో పొటాషియం ఉండటం వల్ల రక్తపోటును అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. ఇది గర్భధారణ సమయంలో హైపర్‌టెన్షన్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. తెలంగాణ మహిళలకు గుడ్ న్యూస్.. అకౌంట్ లోకి రూ. 2,500.. ఆ రోజు నుంచే..! "తెలంగాణ మహిళలకు గుడ్ న్యూస్.. అకౌంట్ లోకి రూ. 2,500.. ఆ రోజు నుంచే..! "రక్తహీనత నివారణ: ఐరన్ మరియు ఫోలేట్ వంటి పోషకాలు పనసలో ఉంటాయి. ఇవి రక్తహీనతను నివారించడంలో సహాయపడతాయి, హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతాయి. పిండం అభివృద్ధికి తోడ్పాటు: పనసలో ఉండే విటమిన్లు, మినరల్స్ పిండం యొక్క సరైన అభివృద్ధికి, ముఖ్యంగా నాడీ వ్యవస్థ అభివృద్ధికి దోహదపడతాయి. మార్నింగ్ సిక్‌నెస్‌కు ఉపశమనం: కొంతమంది గర్భిణీ స్త్రీలు పనస తినడం వల్ల వికారం, వాంతులు (మార్నింగ్ సిక్‌నెస్) తగ్గుతాయని చెబుతారు."పవన్ కల్యాణ్ కెరీర్‌లోనే భారీ డిజాస్టర్ సినిమా బాసూ ఇది..!"ముఖ్య గమనిక: పనస పండు ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ, ఏ కొత్త ఆహారాన్ని తీసుకునే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది. మితంగా తీసుకోవడం ఎప్పుడూ ఉత్తమం. పనస పండును శుభ్రంగా కడిగి, తాజాది మాత్రమే తినాలి.

# బొప్పాయితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు, వీరికి మాత్రం మహా డేంజర్..!!

బొప్పాయి పండు. ఎన్నో ఆరోగ్యకర ప్రయోజనాలు అందిస్తుంది. శరీరంలో ఉన్న విష పదార్థాలను బయటికి పంపిస్తుంది. రక్తం కూడా వృద్ధి చెందుతుంది. అయితే బొప్పాయి పండును తినేవారు మాత్రంకొన్ని సూచనలను తప్పనిసరిగా తెలుసుకోవాలి. లేదంటే పండు తినడం వల్ల అనారోగ్య సమస్యలు రావచ్చు. బొప్పాయి తినటం వలన కొందరిలో సమస్యలు వస్తాయి. అతిగా తినటం కూడా మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. బొప్పాయి ఎవరు తినకూడదో కూడా స్పష్టం చేస్తున్నారు. బొప్పాయి పండు ఒక కప్పు కంటే ఎక్కువగా తీసుకోవటం మంచిది కాదని చెబుతున్నారు. ఈ పండును బాగా తింటే ఎవరికైనా అన్న వాహికకు ఎఫెక్ట్ అవుతుంది. కనుక ఎప్పుడు ఈ పండును తిన్నా ఒక కప్పుకు మించరాదు. గర్భిణీలే కాదు, పాలిచ్చే తల్లులు కూడా బొప్పాయి పండును తినరాదు. తింటే వారు ఇచ్చే పాలతో పలు రసాయనాలు బిడ్డ శరీరంలోకి వెళ్తాయి. దీంతో అవి శిశువులకు లోపాలను కలిగిస్తాయి. బీపీ సమస్యతో బాధపడేవారు, బీపీ ట్యాబ్లెట్లు వేసుకునే వారు బొప్పాయి పండును తినరాదు. తింటే సమస్య తీవ్రతరమవుతుంది. లో బ్లడ్ షుగర్ సమస్యతో బాధపడేవారు బొప్పాయి తినరాదు. తింటే రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలు ఇంకా పడిపోతాయి. కనుక వారు తినరాదు. బొప్పాయి పండును తినే పురుషులు వాటి విత్తనాలను తినకుండా, అవి లోపలికి పోకుండా జాగ్రత్త పడాలి. ఎందుకంటే అవి పురుషుల్లో వీర్యాన్ని నాశనం చేస్తాయి."రాత్రివేళ మీకీ లక్షణాలు కనిపిస్తున్నాయా? అయితే మీ కిడ్నీలు జాగ్రత్త!"ఇక బొప్పాయి పండును ఎవరైనా చాలా తక్కువగా తినాలి. రోజూ తినవచ్చు కానీ ఒక కప్పు మించ కూడదు. బొప్పాయి పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ పండ్లను ఉదయం బ్రేక్ ఫాస్ట్ తరువాత ఒక గంట విరామం ఇచ్చి తినవచ్చు. లేదా మధ్యాహ్నం భోజనం అనంతరం ఒక గంట విరామం ఇచ్చి తినవచ్చు. బొప్పాయి పండ్లలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఎ రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వర్షాకాలంలో వచ్చు బ్యాక్టీయర్ ఇన్ ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడటంతో మేలు చేస్తుంది. బొప్పాయి ఎప్పుడు తిన్నా పరిమితంగా.. రోజూ తీసుకుంటే ఆరోగ్య పరమైన ప్రయోజనాలు అందుతాయి.




# ఆ ఫ్లాప్ ఇప్పటికీ బాధిస్తూ ఉంటుంది



: కొన్ని సినిమాలు ఎంత బావున్నా అవి కమర్షియల్ గా వర్కవుట్ అవ్వవు. మరికొన్ని సినిమాలు కంటెంట్ బాలేకపోయినా హిట్టవుతుంటాయి. ఇంకొన్ని అయితే రిలీజైన టైమ్ ను బట్టి కూడా ఉంటుంది. కొందరు డైరెక్టర్లు కొన్నేళ్ల ముందే ఈ కాలానికి సెట్టయ్యే సినిమాలు చేస్తుంటారు. కానీ ఆ రోజుల్లో ఆడియన్స్ కు ఉన్న థాట్ ప్రాసెస్ కు ఆ సినిమాలు పెద్దగా ఎక్కవు. ఫలితంగా సినిమాలు ఫ్లాప్ అవుతుంటాయి. అలా చాలానే సినిమాలొచ్చాయి. అలాంటి కేటగిరీలో కొన్ని సినిమాలను చెప్తుంటారు. అందులో ధనుష్, శృతి హాసన్ హీరోహీరోయిన్లుగా వచ్చిన త్రీ సినిమా కూడా ఒకటి. ఐశ్వర్యా రజినీకాంత్ దర్శకత్వం వహించిన ఈ సినిమా రిలీజైన టైమ్ లో ఫ్లాపుగా నిలిచింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శృతి హాసన్ త్రీ సినిమా ఇప్పుడు రిలీజైతే చాలా పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుందన్నారు. రీసెంట్ గా కూలీ ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శృతి హాసన్ త్రీ సినిమా గురించి మాట్లాడారు. త్రీ సినిమా తనకెంతో ఇష్టమైన సినిమా అని, ఆ సినిమాకు మంచి రెస్పాన్స్ రాకపోవడం ఇప్పటికీ బాధగానే అనిపిస్తుందని, త్రీ మూవీ చేయడానికి తాను చాలా కష్టపడ్డానని, కానీ ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆడలేదని శృతి అన్నారు. ఒకవేళ త్రీ సినిమా ఇప్పుడు రిలీజ్ అయితే మాత్రం చాలా పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుందని, ఆ సినిమాలోని వై దిస్ కొలవెరి డీ సాంగ్ అప్పట్లో ఎంత వైరల్ అయిందో ఆ సినిమాలోని కంటెంట్ అంతకంటే గొప్పగా ఉండేదని, త్రీ మూవీ ఇప్పుడు రిలీజైతే ఆ సాంగ్ కంటే హిట్టవుతుందని శృతి అభిప్రాయపడ్డారు. శృతి చెప్పినట్టు త్రీ సినిమాలోని కంటెంట్ బావుంటుంది. కానీ ఆ సినిమా ఆల్రెడీ రిలీజై ఫ్లాపైంది కాబట్టి ఇప్పుడేమనుకున్నా ప్రయోజనముండదు.

# గర్ల్‌ఫ్రెండ్ 'నధివే'.. రష్మిక మాయతో నెంబర్ వన్ ట్రెండింగ్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న నటిస్తున్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా నుంచి ఇటీవల విడుదలైన ఫస్ట్ సింగిల్ 'నధివే' ఇప్పుడు సంగీత ప్రియుల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ పాట విడుదలైన కొన్ని గంటల్లోనే ట్రెండింగ్ లిస్ట్‌లో ఎంట్రీ ఇచ్చి, యువతను ఎంతగానో ఆకట్టుకుంటోంది. గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్టైన్‌మెంట్స్ సంస్థలు నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా టీజర్, పోస్టర్స్ ద్వారా మంచి బజ్ క్రియేట్ కాగా, ఇప్పుడు 'నధివే' పాట ఆల్బమ్‌పై మరింత హైప్ తెచ్చింది. యూట్యూబ్ మ్యూజిక్ న్యూ మ్యూజిక్ తెలుగు ప్లే లిస్ట్‌లో ఎ1 ట్రెండింగ్ పాటగా నిలిచింది. ఈ రొమాంటిక్ మెలోడీకి హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందించగా, రకెందు మౌళి రాసిన లిరిక్స్ పాటను మరింత హార్ట్ టచింగ్‌గా చేశాయి. హేషమ్ స్వయంగా ఆలపించిన ఈ పాటలోని మెలోడీ ట్యూన్ కూడా హైలెట్ అయ్యింది.ఈ పాటలో రష్మిక మందన్న, దీక్షిత్ శెట్టి జంటగా కనిపించగా, వీరి మధ్య కెమిస్ట్రీ స్పెషల్ హైలైట్‌గా నిలిచింది. డ్యాన్స్ మువ్స్, ఎక్స్‌ప్రెషన్స్, ఎమోషనల్ కనెక్ట్ అన్నీ పాటకు అదనపు ఆకర్షణగా మారాయి. ఇద్దరూ ఎంత సింపుల్‌గా కనిపించినా.. వారి మధ్య కనిపించే భావోద్వేగాలు ప్రేక్షకులను పూర్తిగా మెప్పిస్తున్నాయి. క్లాస్ టచ్‌తో పాటను తెరకెక్కించడంలో దర్శకుడి మెలకువ స్పష్టంగా కనిపిస్తోంది. వీడియోలోని క్లోజ్‌అప్ షాట్స్, స్టైలిష్ లుక్, లైట్ కలర్స్ వాడకం, మ్యూజిక్‌కు తగ్గట్టుగా డ్యాన్స్ మువ్స్ ఇవన్నీ పాటను యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్‌ను కూడా ఆకట్టుకునేలా చేశాయి. 'నధివే' పాట కొన్ని గంటల్లోనే




లక్షల్లో వ్యూస్‌ను సాధించడంతో పాటే, సోషల్ మీడియాలో అభిమానులు సాంగ్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. మ్యూజిక్ లవర్స్ లో విశేష స్పందన రావడం చూస్తే, సినిమా ఆల్బమ్‌కు మంచి క్రేజ్ ఉందనే చెప్పాలి. ఇప్పుడే ఫస్ట్ సింగిల్ తోనే ఇంత రెస్పాన్స్ రావడంతో, సినిమా మిగతా పాటలు, ప్రమోషన్స్ మీద కూడా క్రేజ్ పెరిగింది. రష్మిక అందం, పెర్ఫార్మెన్స్, కథలోని లేడీ ఓరియెంటెడ్ టచ్ ఇవన్నీ కలిసొచ్చి 'ది గర్ల్‌ఫ్రెండ్' మూవీపై భారీ అంచనాలు తీసుకొస్తున్నాయి. ఇక ఈ పాటతో కలిసొచ్చిన క్రేజ్ సినిమాకు మరింత లాభం చేయనుంది. ఇక సినిమా ప్రేక్షకులను ఎంతగా ఆకట్టుకుంటుందో చూడాలి.

# కింగ్ డమ్.. హీరోయిన్ లవ్లీ డెడికేషన్



టాలీవుడ్‌లో ప్రస్తుతం అందరి ఫోకస్ విజయ్ దేవరకొండ హీరోగా రూపొందిన కింగ్డమ్ మూవీపైనే ఉంది. జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ పై విడుదలకు ముందే భారీ బజ్ నెలకొంది. టీజర్, పాటలు, ప్రమోషన్లతో సినిమాకు మంచి హైప్ వచ్చింది. ఇందులో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, ఆమె పాత్ర గురించి ప్రత్యేకంగా చర్చ జరుగుతోంది. రీసెంట్‌గా చిత్ర బృందం ప్రమోషన్‌లో మరింత ఊపునిచ్చేలా ప్లాన్స్ స్టార్ట్ చేసింది. ఇక మరోవైపు భాగ్యశ్రీ బోర్సే చేసిన పని సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా త్వరలోనే విడుదల కానుండటంతో, భగ్యశ్రీ తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ పూర్తిచేసింది. ఈ విషయాన్ని తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా షేర్ చేయగా, అభిమానులు ఎంతో ఎగ్జైట్ అయ్యారు. కేవలం నటనలోనే కాదు, తనే సొంతంగా డబ్బింగ్ చెప్పడం ద్వారా భగ్యశ్రీ తన పాత్ర పట్ల ప్రేమను చూపించింది. చాలా మంది నాయికలు భాషా పరంగా ఇబ్బంది పడుతూ డబ్బింగ్ ఆర్టిస్టులను ఉపయోగిస్తుంటారు. కానీ భగ్యశ్రీ మాత్రం పూర్తి తెలుగు డైలాగ్స్‌కి స్వయంగా డబ్బింగ్ చెప్పడం స్పెషల్ హైలైట్ అయింది. కొత్త హీరోయిన్‌గా ఇండస్ట్రీకి వచ్చి, ఇంత డెడికేషన్ చూపించడం పై సినీ జనాల్లో కూడా ప్రశంసలు వినిపిస్తున్నాయి. నటనతో పాటు డైలాగ్స్‌లో ఎమోషన్‌ను అద్భుతంగా ప్రెజెంట్ చేయడమే కాకుండా, తెలుగు డైలాగ్స్ ను కూడా కంటెంట్ కు తగ్గట్టుగా చెప్పినట్లు తెలుస్తోంది. భగ్యశ్రీ మాట్లాడుతూ, "ఒక సినిమాకు డబ్బింగ్ అనేది కేవలం లైన్స్ చెప్పడం కాదు. ప్రతి మాటలో భావాన్ని చూపించడం ముఖ్యం. తెలుగు భాషలో సొంతంగా వాయిస్ ఇవ్వడం నా లక్ష్యం. పాత్రలో జీవం పోసే అవకాశం డబ్బింగ్‌తో వచ్చింది" అని తెలిపింది. ఆమె మాటల్లోనూ, ప్రయత్నంలోనూ తెలుగు పట్ల ఉన్న ప్రేమ స్పష్టంగా కనిపిస్తోంది. ఈ డెడికేషన్ వల్ల కింగ్‌డమ్ సినిమాపై అంచనాలు మరింత పెరిగిపోయాయి. ప్రేక్షకులు భగ్యశ్రీ నటనతో పాటు ఆమె వాయిస్ వినడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సినిమా విడుదల తర్వాత ఆమెకు టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాలు రావొచ్చన్న అభిప్రాయం ఫిలిం వర్గాల్లో వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఓ నార్త్ ఇండియన్ హీరోయిన్ తెలుగులో ఇంత ప్రాముఖ్యత ఇవ్వడాన్ని సినీ ప్రియులు ప్రశంసించారు. ఇక కింగ్‌డమ్‌లో భగ్యశ్రీ బోర్సే ప్రదర్శన ఎలా ఉండబోతోందో తెలుసుకోవాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాల్సిందే.



# 'సారీ చెప్పాల్సిందే.. లేకుంటే కింగ్డమ్ ను అడ్డుకుంటాం'

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ లీడ్ రోల్ లో నటించిన కింగ్డమ్ మూవీ మరో ఐదు రోజుల్లో సందడి చేయనుంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఆ సినిమా.. జులై 31వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. స్పై జోనర్ లో రూపొందుతున్న కింగ్డమ్ మూవీపై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. వాటిని పెంచేందుకు మేకర్స్ ఫుల్ గా ట్రై చేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. రీసెంట్ గా కింగ్డమ్ పాడ్ కాస్ట్ పేరుతో టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగాను రంగంలోకి దించారు. విజయ్, గౌతమ్ తో ఆయన చిట్ చాట్ నిర్వహించగా.. ఇంట్రెస్టింగ్ విషయాలు బయటకు వచ్చాయి. ఇప్పుడు మరికొన్ని గంటల్లో ట్రైలర్ రిలీజ్ కానుంది. తిరుపతిలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరగనున్నట్లు మేకర్స్ ఇటీవల ప్రకటించారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా కంప్లీట్ అయ్యాయి. అయితే ఇప్పుడు ఆ ఈవెంట్ లో విజయ్ దేవరకొండ సారీ చెప్పాలని గిరిజన నేతలు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే ఈవెంట్ ను అడ్డుకుంటామని రీసెంట్ గా ప్రకటన విడుదల చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత ఏప్రిల్ 26న హైదరాబాద్ లో నిర్వహించిన కోలీవుడ్ హీరో సూర్య రెట్రో చిత్రం ప్రీ రిలీజ్ ఫంక్షన్ కు విజయ్ దేవరకొండ హాజరయ్యారని గుర్తు చేశారు. ఆ సమయంలో వేదికపై మాట్లాడుతూ.. గిరిజనులపై కించపరిచేలా వ్యాఖ్యానించారని విమర్శించారు. "సూర్య రెట్రో మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో విజయ్.. 500 ఏళ్ల క్రితం గిరిజనులు బుద్ధి లేకుండా, కామన్ సెన్స్ లేకుండా కొట్టుకున్నారని వ్యాఖ్యానించడం దారుణం. దేశంలో 15 కోట్ల మంది, ఆంధ్రప్రదేశ్ లో 85 లక్షల మంది ఉన్న గిరిజన సమాజంపై వ్యాఖ్యలు చేశారు. గిరిజనులు ప్రకృతి ప్రేమికులు" అని తెలిపారు. సమాజంలో బాధ్యత కలిగిన హీరో ఒక జాతిని కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. "గిరిజనులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం. సమాజంలో యూత్ ఫాలోయింగ్ కలిగిన వ్యక్తి.. అలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నాం. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. లేకుంటే ఈవెంట్ ను అడ్డుకుంటాం" అంటూ వార్నింగ్ ఇచ్చారు గిరిజన నేతలు.



# సర్జమీన్ టాక్ ఏంటి..?

మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన లేటెస్ట్ మూవీ సర్జమీన్. పృథ్వీరాజ్, కాజోల్, ఇబ్రహీం అలి ఖాన్, బొమ్మన్ ఇరానీ ఈ సినిమాలో నటించారు. కయోజ్ ఇరాని ఈ మూవీని డైరెక్ట్ చేశారు. కశ్మీర్ ఉగ్రదాడులు అక్కడ ఉన్న ఆర్మీ ఆఫీసర్ విజయ్ మీనన్ కథతోనే ఈ సినిమా తెరకెక్కించారు. దేశభక్తి నేపథ్యంలో ఫ్యామిలీ ఎమోషన్స్ తో వచ్చింది ఈ సర్జమీన్. లేటెస్ట్ డైరెక్ట్ ఓటీటీ రిలీజ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది సర్జమీన్. ఇంతకీ సర్జమీన్ కథ ఏంటంటే.. కశ్మీర్ లో ఉగ్రదాడులు జరుగుతున్న టైం లో ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతారు. ఐతే ఈ దాడుల వెనక ఉన్న కాబిల్ అలియాస్ మోసెన్ ని పట్టుకోవాలని తన టీం తో రంగంలోకి దిగుతాడు విజయ్ మీనన్ (పృథ్వీరాజ్ సుకుమారన్). నిలువెల్లా దేశభక్తి నిండిన విజయ్ మేనన్ కాబిల్ ని కంట్రోల్ లో ఉంచుకుంటాడు. ఐతే ఈ క్రమంలోనే విజయ్ మేనన్ కొడుకు హర్మాన్ ని ఉగ్రవాదులు కిడ్నాప్ చేస్తారు. కాబిల్ ని విడిచి పెట్టకపోతే హర్మన్ ని చంపేస్తామని హెచ్చరిస్తారు. ఆ టైం లో విజయ్ మీనన్ ఏం చేశాడు.. కొడుకుని రక్షించుకుంటాడా...? దేశాన్ని కాపాడుకుంటాడా అన్నది సినిమా దేశభక్తితో ముఖ్యంగా ఉగ్రవాదం నేపథ్యంతో వచ్చిన ఆర్మీ సోల్జర్స్ కథలన్నీ కూడా కేవలం పేట్రియాటిక్ అంశాన్ని తీసుకొని చూపిస్తారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**